www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక : 39 ఆదివారం 22 - 06 - 2025 ఎడిటర్ : పి. జయరాం పేజీలు : 8 వెల : 4

బూర్గంపహాడ్ తహసిల్దార్

## కార్యాలయంలో ఏసీబీ దాడులు



3

మేక్ ఇన్ ఇండియా

## చైనాకే మేలు చేస్తోంది

- మేక్ ఇన్ ఇండియా విఫలమైందన్న రాహుల్ గాంధీ
- భారత్ కన్నా చైనాకే ఎక్కువ ప్రయోజనమని ఆరోపణ
- నిరుద్యోగం పెరిగిపోయిందని విమర్శ



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం ఆశించిన ఫలితాలు ఇవ్వలేదని, ఇది పూర్తి గా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ పథకం ద్వారా మన దేశం కంటే చైనానే అధికంగా లాభపడుతోందని ఆయన ఆరోపించారు. దేశీయంగా 2 లో..



డయాలసిస్ పేషెంట్లకు

## చేయుత పెన్షన్లు

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. డయాలసిస్ పేషెంట్లకు చేయుత పెన్షన్లు ఇవ్వడానికి సిద్ధమైంది. మే నెలలో 4021 మంది డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేసింది. డయాలసిస్ పేషెంట్లకు నెలకు ప్రభుత్వం రూ.2016 మంజూరు చేసింది. బీఆర్ఎస్ హయాంలో కేవలం 4011 మందికి మాత్రమే డయాలసిస్ పేషెంట్లకు ఆసరా పింఛన్లు వచ్చేవి. ఒక్క మే నెలలోనే అంతకు మంచి పెన్షన్లను కాంగ్రెస్ 2లో..

గత ప్రభుత్వంలో రెవెన్యూ

## వ్యవస్థ భ్రష్టుపట్టింది

- రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి
- మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా 10,725 రెవెన్యూ సదస్సులు
- దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం



తొలిఅడుగు, హైదరాబాద్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని, దానిని ప్రక్షాళన చేసి పారదర్శకమైన పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో శనివారం ఆయన హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది ఏప్రిల్ 14న 'భూ భారతి' చట్టాన్ని ఆవిష్కరించారని, ఈ చట్టాన్ని దశలవారీగా అమల్లోకి తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా మూడు విడతల్లో రెవెన్యూ సదస్సులు 2లో..



సింధు జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించే

## ప్రసక్తే లేదు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌పై కఠిన చర్యల్లో భాగంగా సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా నిలిపివేయడం ద్వారా దాయాది దేశానికి ముకుతాడు వేసింది. ఈ ఒప్పందాన్ని పునరుద్ధరించే అవకాశం ఉందా? దీనిపై కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా శనివారంనాడు ఒక ఇంటర్వ్యూలో స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్‌తో సింధూ జలాల 2లో..

## కోడలిపై మామ దాడి



తొలిఅడుగు, హైదరాబాద్ : కుటుంబ విభేదాల కారణంగా మామ తన కోడలిపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం, 68 సంవత్సరాల వయసుగల వెంకటేశ్వర రావు అనే వ్యక్తి, తన కోడలిపై వ్యక్తిగత కక్షతో దాడి చేశాడు. మొదటగా బాధితురాలు ఆస్పత్రిలో చేరిన సమయంలో ఆమె భర్త అరుణ్ ప్రసాద్ విషయం తెలుసుకొని ఈ 2లో..

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

- శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు



తొలిఅడుగు, వరంగల్ : తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని శంషాబాద్ విమానాశ్రయంలో వరంగల్ సుబేదారీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను వరంగల్ కు తరలించారు. కమలాపూర్ మండలంలో గ్రానైట్ క్వారీ వ్యాపారిని బెదిరించి 2 లో..

ఇరాన్‌పై సైనిక చర్యకు

## సిద్ధమవుతున్న అమెరికా



ఇజ్రాయెల్‌కు అమెరికా అండగా నిలిస్తే అందరికీ ముప్పు తప్పదని ఇరాన్ హెచ్చరిక

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఘర్షణ వాతావరణం రోజురోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో, ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాఘ్చి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ యుద్ధంలో 2 లో..

## బాధితురాలికి రక్షణ కల్పించండి



తొలిఅడుగు, హైదరాబాద్ : పరువు హత్య కేసులో భర్తను కోల్పోయిన 21 ఏళ్ల యువతికి రక్షణ కల్పించాలని హైకోర్టు సరూర్నగర్ పోలీసులను ఆదేశించింది. తన భర్త వడ్లకొండ కృష్ణను ఈ సంవత్సరం జనవరిలో సూర్యాపేటలో హత్యకు గుర య్యాడు. ఈ పరువు హత్య 2లో..

హైదరాబాద్‌ను వరదల్లేని

# నగరంగా తీర్చిదిద్దుతాం

- హైడ్రా అంటే కూల్చివేతలు జరిపే సంస్థ కాదు!
- సొంతింటి కలను నిజం చేయడంలో బ్యాంకుల పాత్ర చాలా ముఖ్యమని హైడ్రా కమిషనర్
- ఇంటి రుణాలిచ్చే ముందు బ్యాంకర్లు అన్ని వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచన
- పర్యావరణ హితమైన నగరాభివృద్ధే హైడ్రా ప్రధాన లక్ష్యమని వెల్లడి
- కమిషనర్ రంగనాథ్



తొలిఅడుగు, హైదరాబాద్ : గత ఏడాది జులై 19న హైడ్రా ఏర్పాటైందని, సంస్థ ఆవిర్భావానికి ముందున్న నివాస ప్రాంతాలు, అనుమతులు పొంది నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల జోలికి వెళ్లబోమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. అయితే, హైడ్రా ఏర్పాటైన తదుపరి చేపట్టిన అక్రమ నిర్మాణాలను మాత్రం కచ్చితంగా తొలగిస్తామని స్పష్టం చేశారు. హైడ్రా అంటే కేవలం కూల్చివేతలు జరిపే సంస్థ కాదని, పర్యావరణ అనుకూలమైన నగరాభివృద్ధికి తోడ్పాటును అందించే ఒక వ్యవస్థగా ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. సుస్థిరమైన వ్యాపార వాతావరణానికి హైడ్రా దోహదం చేస్తుందనే విషయాన్ని అందరూ గ్రహిస్తున్నారని అన్నారు. ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ వాల్యుయర్స్, రిజిస్టర్డ్ వాల్యుయర్స్ ఫౌండేషన్, ఐఓవీ హైదరాబాద్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన 'ట్రాన్స్‌ఫర్‌మేటివ్ ఎరాలో వాల్యుయేషన్' అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలో సొంత ఇంటిని సమకూర్చుకోవాలనే ప్రతి ఒక్కరి ఆకాంక్ష నెరవేరడంలో బ్యాంకులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తాయని 2లో..



## మేక్ ఇన్ ఇండియా
# చైనాకే మేలు చేస్తోంది

మొదటిపేజీ తరువాయి

తయారీ రంగం కుంటుపడటంతో నిరుద్యోగం కూడా భారీగా పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మార్కెట్ అయిన 'నెహ్రూ ప్లేస్'ను రాహుల్ గాంధీ సందర్శించారు. అక్కడ పనిచేస్తున్న ఇద్దరు టెక్నీషియన్లతో ఆయన ముచ్చటించారు. ఈ సంభాషణకు సంబంధించిన వీడియోను తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్న రాహుల్, ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానాలపై తన అసంతృప్తిని వెళ్లగక్కారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంతో దేశంలో ఫ్యాక్టరీ రంగం ఊహించని విధంగా అభివృద్ధి చెందుతుందని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. మరి అలాంటప్పుడు తయారీ రంగం ఎందుకు రికార్డు స్థాయిలో కనిష్ఠానికి పడిపోయింది? యువతలో నిరుద్యోగిత రేటు ఎందుకు ఇంతగా పెరిగింది? చైనా నుంచి దిగుమతులు రెట్టింపు ఎందుకయ్యాయి?" అంటూ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోదీ కేవలం నినాదాలు ఇవ్వడంలోనే నిష్ణాతులని, సమస్యలకు పరిష్కారాలు చూపడంలో కాదని ఆయన ఎద్దేవా చేశారు. "2014 నుంచి చూస్తే, మన ఆర్థిక వ్యవస్థలో తయారీ రంగం వాటా 14 శాతానికి తగ్గిపోయింది. నిజం చెప్పాలంటే, మనం వస్తువులను ఇక్కడ కేవలం అసెంబ్లింగ్ చేస్తున్నాం, దిగుమతి చేసుకుంటున్నాం తప్పితే, వాటిని పూర్తిస్థాయిలో తయారుచేయడం లేదు. దీనివల్ల, ఆ వస్తువులను తయారుచేస్తున్న చైనా లాభాల పంట పండించుకుంటోంది" అని రాహుల్ విశ్లేషించారు.

## ఇరాన్‌పై సైనిక చర్యకు
# సిద్ధమవుతున్న అమెరికా

అమెరికా, ఇజ్రాయెల్ పక్షాన చేరితే, అది కేవలం ఇరాన్‌కు మాత్రమే కాకుండా ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ప్రమాదకరంగా పరిణమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఇజ్రాయెల్‌పై ఇరాన్, ఇరాన్‌పై ఇజ్రాయెల్ పరస్పర దాడులతో యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరాన్‌పై సైనిక చర్యకు అమెరికా కూడా సిద్ధమవుతున్నట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వాలా వద్దా అనే అంశంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకుంటారని వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో అబ్బాస్ అరాఘ్చీ స్పందించారు. అమెరికా సైనిక జోక్యం గురించి ఆ దేశ అధ్యక్షుడు ఆలోచించడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధాన్ని నివారించేందుకు దౌత్యపరమైన మార్గాలపై చర్చించేందుకు అరాఘ్చీ జెనీవాలో యూరోపియన్ విదేశాంగ మంత్రులతో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, త్వరలోనే మరోసారి భేటీ కావాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఒకవైపు ఇజ్రాయెల్ దాడులకు అమెరికా రహస్యంగా మద్దతు ఇస్తూ, మరోవైపు అణు ఒప్పంద చర్చలకు తమను ఆహ్వానించడం సరికాదని ఆయన విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికాతో అణు చర్చలు జరపడానికి ఇరాన్ సిద్ధంగా లేదని ఆయన స్పష్టం చేశారు.

# బాధితురాలికి రక్షణ కల్పించండి

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఈ హత్య తర్వాత బాధితురాలుని కూడా అనేకసార్లు చంపుతామని బెదిరింపులు వచ్చాయి. దీనిపై బాధిత యువతి తక్షణ రక్షణ కోరుతూ పోలీసులకు విన్నవించిందని, కానీ అధికారులు స్పందించకపోవడంతో హైకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు బాధిత మహిళకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. న్యాయమూర్తి జె వినోద్ కుమార్, ఆమె తరఫున దాఖలైన పిటిషన్‌ను పరిశీలించిన తర్వాత, ఆమె ప్రస్తుతం ఉన్న చిరునామాను ధృవీకరించిన అనంతరం ఈ ఆదేశాలు జారీ చేశారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 29న సూర్యాపేట పోలీసులకు రాతపూర్వకంగా అభ్యర్థనను సమర్పించారు. కానీ రెండు నెలలు గడిచినా వారు ఎలాంటి స్పందన ఇవ్వలేకపోయారని ఆమె తన పిటిషన్‌లో పేర్కొంది. పిటిషనర్ న్యాయవాది వాదన ప్రకారం.. తన భర్త హత్య అయిన జనవరి 26 తరువాత నుంచి తాను నిరంతరంగా బెదిరింపులు ఎదుర్కొంటున్నానని పేర్కొంది.

ఇంత తీవ్ర విషయాన్ని పోలీసులు ఎందుకు పట్టించుకోలేదనే అంశంపై న్యాయమూర్తి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సూర్యాపేట పోలీసుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. ఇక ఆమె ప్రస్తుతం హైదరాబాదు నగరంలోని దిల్‌సుఖ్‌నగర్‌లో నివసిస్తున్నందున, హైకోర్టు హోం శాఖ ప్రభుత్వ న్యాయవాదికి ఆదేశిస్తూ, సరూర్‌నగర్ పోలీసులను ఆమెకు తక్షణ రక్షణ కల్పించాలని ఆదేశించింది. అంతేకాకుండా పోలీసుల చర్యలపై నివేదికను సమర్పించాలని ఆదేశించింది. ఈ కేసును జూన్ 23న తదుపరి విచారణకు ఉంచింది.

# డయాలసిస్ పేషెంట్లకు చేయుత పెన్షన్లు



చేసింది. మంత్రి సీతక్క చొరవతో నూతన లబ్ధిదారులని ప్రభుత్వం ఎంపిక చేస్తోంది. మొదటగా డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లు మంజూరు చేయడానికి ఒకే చెప్పింది. త్వరలో హెచ్ఐవీ పేషెంట్లకు కూడా పెన్షన్లు ఇవ్వడానికి ఆమోదించింది. తమకు పెన్షన్లు మంజూరు చేయాలని ఇప్పటికే 13 వేల మంది హెచ్ఐవీ భాదితులు దరఖాస్తు చేసుకున్నారు. త్వరలో అన్నిరకాల నూతన పెన్షన్‌దారులను ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. ఆర్థిక శాఖ అనుమతులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కోరింది. అనుమతులు రాగానే నూతన పెన్షన్లు ఇవ్వనుంది. పింఛన్ల కోసం నెలకు రూ.993 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.

# సింధు జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదు

మొదటిపేజీ తరువాయి



ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని ఆయన సమాధానమిచ్చారు. ఈ ఒప్పందాన్ని ఏకపక్షంగా తాము రద్దు చేయలేదని, పాకిస్థాన్ పదేపదే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతుండటంతో చట్టపరంగా ఒప్పందాన్ని సస్పెండ్ చేశామని చెప్పారు. 'లేదు, ఎప్పటికీ ఒప్పందాన్ని పునరుద్ధరించం. అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయకూడదు. అయితే తాత్కాలికంగా నిలిపివేసే హక్కు మాకు ఉంది' అని అమిత్‌షా తెలిపారు. 1960 ఒప్పందంలోని ప్రియాంబుల్‌ను ప్రస్తావిస్తూ, ఇండియా-పాకిస్థాన్ మధ్య శాంతి, ప్రగతికి ఉద్దేశించినట్టు అందులో చెప్పడం జరిగిందని అన్నారు. అయితే దానిని ఉల్లంఘించడం అంటూ జరిగితే ఒప్పందానికి అర్థమే లేకుండా పోతుందని అన్నారు. తమకు హక్కుభుక్తమైన జలాలను తాము సక్రమంగా వినియోగించుకుంటామని, కెనాల్ నిర్మాణం ద్వారా నీటిని రాజస్థాన్‌కు మళ్లిస్తామని చెప్పారు. ఏప్రిల్ 21న జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై మాట్లాడుతూ, కశ్మీర్‌లో శాంతి, పర్యాటకాన్ని దెబ్బతీసి, కశ్మీర్ యువకులను తప్పదారి పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగానే ఈ దాడి జరిగిందని చెప్పారు. కశ్మీర్‌తో పాటు యావద్దేశం ఈ ఉగ్రదాడికి వ్యతిరేకంగా సంఘీభావం తెలిపిందన్నారు. పాకిస్థాన్ ఎంచుకున్న మార్గాన్ని ఏమాత్రం జాప్యం చేయకుండా తిప్పికొట్టామని చెప్పారు. జనావాసాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ దాడులు జరపడంతో పాక్ ఎయిర్‌బేస్‌లను ఇండియా ధ్వంసం చేసిందని, కాల్పుల విరమణకు పాక్ కోరడంతో అందుకు అంగీకరించామని చెప్పారు.

## హైదరాబాద్‌ను వరదల్లేని
# నగరంగా తీర్చిదిద్దుతాం



ఆయన అన్నారు. గృహ రుణాలు మంజూరు చేసేటప్పుడు బ్యాంకర్లు అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన హితవు పలికారు. మోసపూరిత కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా ప్రజల సొంతింటి కలను సాకారం చేయడంలో స్థిరాస్తి వ్యాపార సంస్థలతో పాటు, ఆర్థిక సహాయం అందించే సంస్థలు కూడా సమాన బాధ్యత వహించాలని రంగనాథ్ స్పష్టం చేశారు. కొన్ని సందర్భాల్లో ఒక సర్వే నంబర్‌ను చూపించి, వేరొక ప్రదేశంలో నిర్మాణాలు చేపడుతున్న మోసాల పట్ల బ్యాంకర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఆర్థిక సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలకు ఆస్తుల విలువలను నిర్ధారించే ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయత, కచ్చితత్వాన్ని కాపాడటంలో వాల్యుయేషన్ నిపుణుల పాత్ర ఎంతో కీలకమైందని ఆయన అభిప్రాయపడ్డారు. స్థిరాస్తుల విలువలను అంచనా వేయడంలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించడం కూడా అంతే ముఖ్యమని రంగనాథ్ నొక్కి చెప్పారు. గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించడం ద్వారా హైదరాబాద్‌ను వరద ముప్పులేని నగరంగా తీర్చిదిద్దడమే హైడ్రా ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. ఈ దిశగా, చెరువులు, నాలాలు, పార్కులు, రహదారులపై జరుగుతున్న ఆక్రమణలను నిరోధించి, ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలను పరిరక్షించేందుకు హైడ్రా అధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న వెయ్యికి పైగా చెరువులను పునరుద్ధరించి, పార్కులన్నింటినీ పచ్చదనంతో తీర్చిదిద్దినప్పుడు పర్యావరణ సమతుల్యతను సాధించగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# గత ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థ భ్రష్టుపట్టింది

మొదటిపేజీ తరువాయి

సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టగా, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో జూన్ 3 నుంచి 20 వరకు మిగిలిన ప్రాంతాల్లో సదస్సులు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులను నిర్వహించామని, వీటి ద్వారా ప్రజల నుంచి 8.58 లక్షల దరఖాస్తులు అందాయని మంత్రి వెల్లడించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేల దరఖాస్తులు రాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 61 వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48 వేలు, నల్గొండ జిల్లాలో 42 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ఒకరోజు ముందే ఆయా గ్రామాల్లో రైతులకు, ప్రజలకు ఉచితంగా దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వెళ్లి ఎలాంటి రుసుము తీసుకోకుండా దరఖాస్తులు స్వీకరించారని వివరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు కూడా అందజేశామన్నారు.

# కోడలిపై మామ దాడి

వయసులో తన తండ్రిని పోలీసులు తీసుకెళ్తే బాగోదని ఈ దాడిని తానే చేసినట్లు పోలీసులకు చెప్పాలని భార్యని సైతం ఒప్పించాడు. బాధితురాలు కూడా అదే కథనాన్ని చెప్పినట్లు తెలుస్తోంది. ఆమె భర్తతో జరిగిన వాగ్వాదంలో గమనించకుండా గాయపడినట్లు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనలో దాడి చేసిన మామ పై ఆరోపణలు చేయకుండా భర్తనే తన మీద దాడి చేసినట్లు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో పోలీసులు మొదట భర్త అరుణ్ ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అయితే, పోలీసులు దర్యాప్తు ప్రారంభించిన తర్వాత పరిస్థితి పూర్తిగా తారుమారైంది. ఆసుపత్రిలో ఉన్న బాధితురాలి గాయాల తాలూకు వివరాలు, గాయాల స్వభావం, దాడి విధానం పరిశీలించిన పోలీసులు కొన్ని అనుమానాలకు లోనయ్యారు. ముఖ్యంగా ఆమె గాయాలు కత్తితో దాడి చేసినట్లు స్పష్టంగా ఉండటంతో, ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. దీంతో కేసులో కీలక మలుపు వచ్చి చేరింది. మామ వెంకటేశ్వరరావు గత కొంతకాలంగా కోడలితో విభేదాలు పెట్టుకున్నాడు. కుటుంబ విషయాల్లో కోడలిపైనే ముద్ర వేస్తూ, విభేదాలు పెంచుకున్నట్లు తెలిసింది. గురువారం రోజు ఆవేశానికి లోనై అతడు తన కోడలిపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. తన తండ్రి స్థానంలో తానే నిందితుడిగా నిలబడాలని భావించి, తండ్రిని జైలుకు పంపకూడదన్న భావనతో దర్యాప్తును తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించాడు. అయితే ఈ కథలో మామ వెంకటేశ్వర రావు కూడా ఆసుపత్రిలో చేరారు. ఇదే సమయంలో తనకి ఆరోగ్యం బాలేదని హాస్పిటల్ లో ఉండటంతో పోలీసులకు అక్కడే అనుమానం మొదలైంది. దీంతోపాటు విచారణ సమయంలో బాధితురాలు పొంతనలేని సమాధానాలు చెబుతున్న నేపథ్యంలో పోలీసులకు అనుమానం వచ్చి తమదైన స్టైల్ లో విచారించగా అసలు నిజం బయటపడింది.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

ఆరోపణలపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 308(2), 308(4), 352 కింద కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మనోజ్ రెడ్డి అనే వ్యక్తి కమలాపూర్ మండలంలోని వంగపల్లిలో గ్రానైట్ క్వారీ నిర్వహిస్తున్నారు. హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తనను రూ.50 లక్షలు ఇవ్వాలని బెదిరించినట్లు మనోజ్ రెడ్డి భార్య ఉమాదేవీ సుబేదారీ పీఎస్‌లో చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే సుబేదారీ పోలీసులు శనివారం తెల్లవారుజామున శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టుతో సుబేదారి పోలీస్ స్టేషన్ ఎదుట తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కౌశిక్ రెడ్డి భార్య శాలిని రెడ్డి, కౌశిక్ సోదరుడు ప్రతీక్ రెడ్డి పలువురు బీఆర్ఎస్ నేతలు ఆయనను పరామర్శించేందుకు తరలివస్తున్నారు. ఈ క్రమంలోనే మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. లాయర్ తో కలిసి పోలీస్ స్టేషన్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అలాగే బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి కూడా స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. దీంతో స్టేషన్ చుట్టూ పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఇదెలా ఉంటే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని ఎంజీఎంలో వైద్య పరీక్షల అనంతరం ఆయనను పోలీసు కోర్టుకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.


హైదరాబాద్
తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని హనుమాన్ ఆలయంలో ప్రతేక పూజలు




తొలిఅడుగు, జనగాం, జూన్ 21 : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని హనుమాన్ ఆలయంలో ప్రతేక పూజలు చేశారు. తరిగొప్పుల మండలం జెగ్గయ్యపేట గ్రామం ఎర్రవల్లి కెసిఆర్ వవ్యసాయ క్షేత్రంలో గాయపడి సోమాజిగూడలోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని హనుమాన్ ఆలయంలో బి ఆర్ ఎస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి, అభిషేకం చేయించి ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో మాజి వార్డు మెంబర్ పరుమని కొమురయ్య,ఆవుల సంపత్, ఆవుల కనకయ్య,దేవులపల్లి రవి, గొలుసుల వెంకటయ్య,గొలుసుల సారయ్య,గొలుసుల రాజు, గొలుసుల కర్ణాకర్,సొంటెక్క అంజయ్య, పురవాణి రాజయ్య,సొంటెక్క చంద్రయ్య, సొంటెక్క ఓదెలు,సొంటెక్క కనకయ్య,సొంటెక్క వెంకటేశ్వర్లు,బత్తుల రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫా ఒమేగా సంస్థ ఆధ్వర్యంలో పేదలకి ఆహార పదార్థాల పంపిణీ:



తొలిఅడుగు, కల్వకుర్తి, జూన్ 21 : కల్వకుర్తి నియోజకవర్గం (అమనగల్ ): ఆమనగల్ మండల పరిధిలోని కొనాపూర్ గ్రామంలో శనివారం ఆల్ఫా ఒమేగా సంస్థ ఆధ్వర్యం లో పేదలకి ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆల్ఫా ఒమేగా సంస్థ దైవ సేవకులు కిరణ్ ఏలైజా మాట్లాడుతూ పేదలకి సేవ చేయటం యేసు ప్రభువు మాకు ఇచ్చిన అవకాశమన్నారు. పేదలకి , అనాథలకి బలహీనులకి యేసు ప్రభువు చేసిన పరిచర్య ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఆల్ఫా ఒమేగా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిరుపేదలైన ప్రజలకు ఆహార పదార్థాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కట్ట రవి తదితరులు పాల్గొన్నారు.

## కుందారం ఉన్నత పాఠశాల లో అంతర్జాతీయ యోగా దినోత్సవం




తొలిఅడుగు, జనగామ,జూన్ 21 : స్థానిక కుందారం ఉన్నత పాఠశాల ఆవరణ లో సుమారు 80 మంది విద్యార్థినీ విద్యార్థులు 10 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి,ఎ ఎ పి సి చైర్ పర్సన్ కొంగరి సుమలత ,అంగన్వాడీ టీచర్లు, పల్లె దవాఖాన వైద్యురాలు సంధ్య , ఆశా వర్కర్లు, మహిళా సంఘాల బాధ్యులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సుమారు 90 నిమిషాల పాటు యోగ, ధ్యానం, ప్రాణాయామం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీమతి ఎం సుధారాణి ఆధ్వర్యంలో ఘనంగా ఏకాగ్రతతో నిర్వహించుకోనైనది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బిట్ల రవిశంకర్ ఉపాధ్యాయులు శ్రీ పి వెంకటేశ్వర్లు , డి రజిత , కే కృష్ణవేణి ,కే రమాదేవి ,వి శ్రీనివాసచారి ,బి రాములు ,ఎం రజిని ఆర్ సిద్ధార్థ లు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు 14వ వర్ధంతి

**– విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ తరపున ఘన నివాళి**




తొలిఅడుగు, జనగామ,జూన్ 21 : జనగామ జిల్లా విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు. సాంబ చారి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలని తొలిదశ నుండే ఉద్యమాలు చేస్తూ రాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర వహించి తన జీవితాన్నే పనంగా పెట్టి రాష్ట్రం ఏర్పడితే ఎన్నో లాభాలు చేకూరుతాయనే ఉద్దేశంతో మలిదశ ఉద్యమం లో భాగంగా ఎన్నో వ్యూహాలు రచించి రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించిన జయశంకర్ ఆశయాలను అమలు పరచాలని అదేవిధంగా అసెంబ్లీ ప్రాంగణంలో జయశంకర్ సార్ పెద్ద కాస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఈ యొక్క రాష్ట్రా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు దీగోజు నరసింహచారి మరియు సంఘం ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధిరాములు, కోశాధికారి సాతెల్లి రాజమౌళి, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్, బండ్ల మల్లేశం, మద్దోజు సిద్దయ్య చారి, మైలారం దామోదర్, వీరస్వామి, పడకంటి శ్రీరాములు, ముమ్మడి గణేష్, కాసోజు సంతోష్ మరియు సంఘ సభ్యులు పాల్గొని నినాదాలు చేశారు.

## బూర్గంపహాడ్ తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు



తొలిఅడుగు, మణుగూరు, జూన్ 21 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ మండలం తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై అవినీతి శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ సిహెచ్. నవ క్రాంత్ ను సరైన ఆధారాలతో పట్టుకున్నారు. బాధితుల సమాచారం మేరకు రేషన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసి రేషన్ కార్డు మంజూరు అయ్యేలా చేయడానికి రూ.4000 లంచం డిమాండ్ చేసినట్లు బాధితులు తెలిపారు. బాధితులు లంచం డిమాండ్ చేసినట్లు అవినీతి శాఖ ( ఏసీబీ ) అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఎసిబి అధికారులు రంగంలోకి దిగి పక్కా వ్యూహం ప్రకారం తనిఖీలు చేశారు. ఈరోజు (శనివారం) నవ క్రాంత్ బాధ్యుల నుండి రూ. 2500 లంచం తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పి వై.రమేష్ ఆధ్వర్యంలో జరిపిన దాడిలో నేరానికి పాల్పడుతూ పట్టుబడ్డాడు. అనంతరం అదుపులోకి తీసుకొని మరింత సమాచారం కోసం విచారణ చేపట్టారు.

## సెయింట్ పీటర్స్ టాలెంట్ స్కూల్లో ఘనంగా యోగా దినోత్సవం



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 21 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ తూప్రాన్ రోడ్ లో గల సెయింట్ పీటర్స్ టాలెంట్ స్కూల్లో ఘనంగా యోగా దినోత్సవం ప్రిన్సిపాల్ ఫాదర్ ఫిలిక్స్ కరస్పాండెంట్ సేవియర్ ఆధ్వర్యంలో ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని విద్యార్థి విద్యార్థులు చే నిర్వహించడం జరిగింది ఈ యోగ దినోత్సవాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగా అంటే వన్ ఎర్త్ వన్ హెల్త్ అని, యోగ వల్ల ఉపయోగాలు తెలియజేస్తూ, ఈ యాంత్రికమైన జీవితంలో మనిషి చాలా సమస్యలతో బాధపడుతున్నాడు అని యోగ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది, శారీరకంగా ,మానసికంగా మనిషిని దృఢంగా మార్చుతుంది, రోగనిరోధక శక్తి పెంచుతుంది, శ్వాసక్రియలో ఇబ్బందులు తొలగుతాయి .తలనొప్పి, మైగ్రేన్, పార్శ్వపు నొప్పి తగ్గుతుంది, జీర్ణ సమస్యలు తగ్గి కొవ్వును కరిగిస్తుంది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొని విజయవంతం చేశారు.

## 5రకాల పప్పు దినుసులతో అద్భుత యోగా చిత్రం వేసిన రామకోటి రామరాజు

**– 7అడుగుల వినూతన చిత్రాన్ని చిత్రించిన రామకోటి సంస్థ**
**– గత 30సంవత్సరాలనుండి అనేక రకాల చిత్రాలు ఆవిష్కరణ**




తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 21 : యోగా అనేది ఒక సాధనమని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని 5రకాల పప్పు దినుసులు (కందిపప్పు, ఎర్రపప్పు, శనిగెపప్పు, మినుపప్పు, పెసరుపప్పు) ఉపయోగించి 7 అడుగుల యోగా చేస్తున్న భారీ చిత్రాన్ని 3రోజులు శ్రమించి అద్భుతంగా చిత్రించి శనివారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి సందేశాన్నిచ్చారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, ప్రముఖ కళాకారుడు రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వలన శరీరానికి, మనస్సుకు మానసిక ప్రశాంతత చేకూరుతుందని శారీరక ఆరోగ్యం కోసం ప్రపంచం మొత్తం యోగాను తమ జీవన విధానంలో చేసుకుంటున్నారు. చక్కని ఆరోగ్యం కోసం నిర్వహించే అతిపెద్ద ప్రజా ఉద్యమంలో యోగాడే ఒకటన్నారు.

## ఘనంగా ప్రపంచ మానవవాద దినోత్సవ వేడుకలు

**– హ్యూమనిస్ట్ హౌస్‌లో ప్రత్యేక కార్యక్రమం**
**– బిమానవ వికాస వేదిక ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహణ**




తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 21: ప్రపంచ మానవవాద దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హుజురాబాద్ పట్టణంలో విజ్ఞాన వికాస కేంద్రం (హ్యూమనిస్ట్ హౌస్, మానవవాద నిలయం)లో మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య మాట్లాడుతూ,మనిషిని మనిషిగా గౌరవించే సమాజం అవసరం. కుల, మత, లింగ, ప్రాంత భేదాలు లేకుండా అన్ని మానవులు సమానత్వంతో జీవించే సామాజిక నిర్మాణం ఏర్పడాలి. అదే లక్ష్యంగా మానవ వికాస వేదిక కృషి చేస్తోంది,అని పేర్కొన్నారు. అలాగే,ప్రతి సంవత్సరం జూన్ 21న నిర్వహించే వరల్డ్ హ్యూమనిస్ట్ డే అనేది మానవతావాదాన్ని తాత్విక జీవన దృష్టికోణంగా విస్తరించే కార్యక్రమం. మతాలకన్నా ముందుగా మనిషే ప్రధానుడు. అజ్ఞానం, మూఢనమ్మకాలు, స్వార్థం మనిషిని విభజిస్తున్నాయి. అందుకే మానవత్వాన్ని కాపాడుకోవడం అత్యవసరం అని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మోలుగురి ప్రభాకర్ (మాజీ జడ్పీటీసీ), పేరుక సుందరయ్య (జిల్లా ఉపాధ్యక్షుడు), కొక్కటి స్వామి (కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు), చదిరం సారంగపాణి (హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు), ఇల్లందుల రమేష్ (సోషల్ వర్కర్), వేల్పుల భాస్కర్ (వార్డెన్), మీడిదొడ్డి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవం



తొలిఅడుగు, చిన్నకోడూరు, జూన్ 21: మండలంలోని రామంచ ప్రాథమిక పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ యోగాసనాలు చేశారు. యోగా చేయడం వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్, ఉపాధ్యాయులు సురేష్ కుమార్, వరప్రసాద్, యాదయ్య, లలిత, సునీత, నాగమణి, వాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనగామ లోని స్ప్రింగ్ వాలీ గ్లోబల్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



తొలిఅడుగు, జనగాం, జూన్ 21 : యోగ డే ని పురస్కరించుకొని ఈరోజు బాలాజీ నగర్, జనగామ లోని స్ప్రింగ్ వాలీ గ్లోబల్ స్కూల్లో ఘనంగా యోగ డే ని జరుపుకున్నారు. ముఖ్య అతిధులుగా యోగ గురువులు శ్రీమతి యశోద మరియు శ్రీ గీతేష్ బజాజ్ విచ్చేసి వారి యొక్క అమూల్యమైన సందేషాన్ని ఇస్తూ పిల్లలకు చక్కటి ఆసనాలను నేర్పించి వాటి ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమములో కరెస్పాండంట్ శ్రీ నలుసాని తిరుపతి రెడ్డి , ప్రిన్సిపాల్ శ్రీ రావుల ఉపేందర్ బాబు , మరియు పేరెంట్స్, స్టాఫ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ అంటేనే పేదోడి ప్రభుత్వం

- కాంగ్రెస్ తోనే సబ్బండా వర్గాలకు మేలు
- నియోజకవర్గంలో లబ్ధిదారులందరికీ పక్కాగా ఇందిరమ్మ ఇల్లు
- సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రుల చిత్ర పాటలకు పాలభిషేకం
- నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ



తొలి అడుగు, సిద్దిపేట్, జూన్ 21 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు సీఎం రేవంత్ రెడ్డి పేదోడి సొంత ఇంటి కళ నిజం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట నియోజకవర్గం లో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది అందుకు కృతజ్ఞతగా సీఎం రేవంత్ రెడ్డిగారికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి, ఇంచార్జ్ మంత్రి వర్యులు గడ్డం వివేక్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గార్ల చిత్రపటలకు కాంగ్రెస్ క్యాంప్ ఆఫీస్ లో నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే నీకు పేదోడు ప్రభుత్వమని కాంగ్రెస్ తోనే సబ్బండ వర్గాలకు మేలు జరుగుతుందని నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులందరికీ పక్కాగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు అంతేకాకుండా వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ప్రభుత్వ ప్రవేశపెట్టే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, కౌన్సిలర్లు ఆలకుంట మహేందర్, టౌన్ అధ్యక్షులు అత్తు ఇమామ్ సాకి ఆనంద్, ఎండి రియాజ్, మార్క సతీష్, దాస అంజయ్య,చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గయసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా రెవెన్యూ భూభారతిలో గిరిజనేతరులకు పట్టాలు మంజూరు చేయకూడద

- ఆదివాసీ చట్టాలు అయినా 1/70 చట్టం పిసా(1976) చట్టాన్ని ఉల్లంగించి ఇందిరమ్మ ఇళ్లను గిరిజనేతరులకు మంజూరు చేసి మా ఆదివాసీలకు అన్యాయం చేశారు
- మణుగూరు మండల పరిధిలో సర్వేనెంబర్ 138, 2:30 గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారి నుండి తిరిగి రెవెన్యూ శాఖ వారు స్వాధీనం చేసుకోవాలి



తొలిఅడుగు, మణుగూరు, జూన్ 21 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ది 21-6-2025 నాడు ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘ నాయకులు మణుగూరు ఎమ్మార్వో గారికి కలిసి పలు సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఈ సమావేశం ఉద్దేశించి సంఘ నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం లో ఆదివాసీల అభివృద్ధి కోసం భారత రాజ్యాంగం హక్కులు చట్టాలు కల్పించడం జరిగింది. కానీ నేడు ఆ చట్టాలు పాలక ప్రభుత్వాలు ఉల్లంఘిస్తూ ఆదివాసుల మనుగడను దెబ్బతీస్తున్నాయి అన్నారు.అలాగే నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతిలో ఏజెన్సీ ప్రాంతానికి అక్రమంగా వలస వచ్చిన గిరిజనేతరులకు భూమి పట్టాలు మంజూరు చేసే అవకాశం కల్పించకూడదు . ఎందుకంటే ఏజెన్సీ ప్రాంతంలో1/70, చట్టం 1/59 చట్టం, పిసా చట్టం (1976) అనేవి అమల్లో ఉన్నాయి వీటి ద్వారా ఆదివాసి భూములకు మాత్రమే రక్షణ ఉంటుంది. కావున గిరిజనేతరులకు భూమి పట్టాలు మంజూరు చేయడం అనేది మా ఆదివాసి చట్టాలకు విరుద్ధం.1970 నుండి గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చి ఆక్రమించిన భూములకు భూభారతిలో పట్టాలు చేసే అవకాశం ఇవ్వకూడదు. గిరిజనేతరలు ఇప్పటివరకు ఆక్రమించిన భూములను రెవెన్యూ శాఖ వారు స్వాధీనం చేసుకొని మా నిరుపేద ఆదివాసీలకు పంపిణి చెయ్యాలి.1970 సంవత్సరం కంటే ముందు నుండి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనే తరులకు మాత్రమే భూ భారతి లో భూ పట్టలకు వీలు కలిపించాలి. అలాగే నేడు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. మా ప్రాంతంలో 1/70 చట్టం అమల్లో ఉన్న కూడా గిరిజన ఇతరులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదివాసులకు అన్యాయం చేయడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో పిసా చట్టం (1976) ప్రకారం గ్రామ సభ తీర్మానం ద్వారా ప్రభుత్వ పథకాల ఎంపిక అనేది జరగాలి. కానీ ఏజెన్సీ చట్టాల నేడు ప్రభుత్వం వ్యవహరిస్తుంది. గతంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే విధంగా డబల్ బెడ్ రూమ్ ప్రాంతంలో అధిక శాతం గిరిజనేతరులకు మంజూరు చేయడంతో రాష్ట్ర నాయకత్వం వారు తెలంగాణ హైకోర్టులో ఆశ్రయించి కేసు వెయ్యడం జరిగింది. తెలంగాణ హైకోర్టు వారు ఏజెన్సీ చట్టాలను పరిగణలోకి తీసుకోని గిరిజనేతరులకు మంజూరు చేయబడిన ఇళ్లను రద్దు చేయడం జరిగింది. కేసు %ష. ౖా (272 శీట% 2020). కావున ఇందిరమ్మ ఇళ్లపై తగిన విచారణ జరిపి ఆదివాసులకు న్యాయం చేసి విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మణుగూరు మండల పరిధిలో ఉడతానేని గ్రామ పరిధిలో మణుగూరు నుండి చినరాయ గూడెం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ప్రభుత్వ స్థలంను ఆక్రమించడం జరిగింది, ఆక్రమించడమే కాకుండా ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టి చుట్టూ పెంచింగ్ వేయడం జరిగింది, గత రెవెన్యూ శాఖ వారు ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 138 సూచించు బోర్డును కూడా ధ్వంసం చేసినారు. దీనిపైన కూడా మణుగూరు ఎమ్మార్వో గారు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తులపై చట్ట పర్యాయమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమి రక్షించవలసిందిగా కోరినారు మా ఆదివాసి సంక్షేమ పరిషత్ ద్వారా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని ఈ సభ ముఖంగా తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వాగబోయిన శీను, మణుగూరు డివిజన్ అధ్యక్షులు ఈసం సూర్య బాబు, జాయింట్ సెక్రెటరీ పూనెం రమేష్ ఉపాధ్యక్షులు సోలం వెంకటరమణ, మణుగూరు మండల అధ్యక్షులు సోలం హరిశంకర్, కంగల ప్రవీణ్ , కాటిబోయిన నరసింహరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం:

- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి





తొలిఅడుగు, జూన్ 21 కల్వకుర్తి : నియోజకవర్గం (కడ్తాల్ ):కడ్తాల్ పట్టణ కేంద్రంలో మానవ జీవన శైలిలో ఆరోగ్య కరంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు యోగ చేయాలని పేర్కొన్నారు. ప్రశాంతతను పెంపొందించడానికి యోగా ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కడ్తాల్ మండల కేంద్రంలో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి దశరత్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరికి దినచర్యలో యోగా ముఖ్యమైన అధ్యాయమని పేర్కొన్నారు.యోగా అంటే కేవలం వ్యాయామమే కాదని క్రమశిక్షణ,ఏకాగ్రత పెంపొందుతాయని తెలిపారు.జీవితంలోని అన్ని అంశాల మధ్య సమతుల్యతను సాధించడమే కాకుండా, ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు యోగా సమగ్ర విధానాన్ని అందిస్తుందని అన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు యోగాను అవలంబించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ,మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ రైతు కోఆర్డినేటర్ మంగల్పల్లి నరసింహ, మాజీ వార్డు సభ్యులు కేశని మహేష్, గురిగళ్ళ రామచంద్రయ్య,మూడ అశోక్, పాండు నాయక్, క్యామ వెంకటేష్, సిద్దిగారి వెంకటేష్,మూడ రవి,అమృతం పాండు, సిద్దిగారి దాసు, మొగిళ్ళ చెన్నయ్య, అంజి ,శ్రీను ,సురేష్ ,శ్రీకాంత్, కృష్ణ, రమేష్ ,కుమార్, కరుణాకర్, రాఘవ ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డిఒక నీచ నికృష్టుడు

- యువజన కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 21 : హుజూరాబాద్ శాసన సభ్యునిగా హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల పరువు తీస్తున్నాడు తెలంగాణ రాష్ట్రంలో హుజూరాబాద్ నియోజకవర్గానికి రాజకీయ పరంగా వ్యాపార పరంగా గొప్ప పేరు ఉన్నటువంటి హుజూరాబాద్ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో హుజూరాబాద్ నియోజకవర్గం పేరు చెబితే ఎదుటి వ్యక్తి నవ్వుకునేలా చేస్తున్నాడు కౌశిక్ రెడ్డి ని ఒక బ్లాక్మెయిల్ కేసులో పోలీసులు అరెస్ట్ చేస్తే అయినేదో స్వతంత్ర పోరాటంలో. ఉద్యమకారుడిలా ఫీల్ అవుతున్నాడు చేసేది గబ్బు పనులు చెప్పేవి శ్రీరంగ నీతులు ఉద్యోగాలు పెట్టిస్తానని డబ్బులు వసూలు చేసి డబ్బులు తీసుకొని ఉద్యోగాలు ఇప్పించకుండా డబ్బులను కాజేసిన నువ్వు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మీద అబండాలు వెయ్యడం తగదు బ్లాక్మెయిల్ అనే పదానికి అర్ధమే నువ్వు కౌశిక్ రెడ్డి గేలిపించకపోతే కుటుంబంతో సహా చస్తానని బెదిరించినోడివి నువ్వు .కబర్దార్ కౌశిక్ రెడ్డికాంగ్రెస్ పార్టీ ని కానీ ప్రభుత్వాన్ని కానీ నీకు ఇష్టమచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదు హుజూరాబాద్ నియోజకవర్గంలో తిరగనివ్వం రేవంతన్న పాలనలో నీలాంటి దొంగలను బ్లాక్మెయిల్ గాళ్లను శిక్షించే బాధ్యత ఈ ప్రజా పభుత్వానిది అని చిన్నల శ్రీకాంత్ యాదవ్ హెచ్చరించారు . ఈ పత్రిక సమావేశంలో పట్టణ ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు బిసాడి వంశీ రాజేష్ వంశీ రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు



తొలి అడుగు, ఇల్లంతకుంట, జూన్ 21 : అర్ధరాత్రి దేశం దాటనికి ప్రయత్నించిన హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నీ శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో అరెస్టు చేసిన పోలీసులు హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గుండేడు గ్రామంలో ఓ క్వారీ యజమానిని అతని కుటుంబ సభ్యులను 50 లక్షలు ఇవ్వకపోతే చంపుతా అని బెదిరించిన కేసులో వరంగల్ సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు. గత కొద్ది రోజులుగా పోలీసుల కండ్లు కప్పి తప్పించుకుని తిరుగుతున్న కౌశిక్ రెడ్డి ఏ తప్పు చేయని కౌశిక్ రెడ్డి పారిపోవడం ఎందుకు అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

మాటల మాంత్రికుడు పాత్రో

తెలుగు చిత్ర సీమ లో చెరగని సంతకం గణేష్ పాత్రో. సినిమాలను బట్టి, పాత్రలకు సమయోచితంగా, సందర్భాను సారంగా మాటలు రాయడంలో ఆయనకు ఆయనే సాటి. దర్శకుడి ఆలోచనలను అర్థం చేసుకుని, అందుకు అను గుణంగా సంభాషణలు రాయడం అన్నది మామూలు విషయం కాదు. అంత సులువు కానే కాదు. దర్శకుని మనోభావాలు ప్రతిబింబించేలా రచయిత సంభాషణలు రాస్తేనే సదరు సినిమా ప్రేక్షకుల ఆదరాన్ని చూర గొంటున్నదన్న మాట యదార్థం. కొందరు దర్శకులకు, కొందరు రచయితలతో కలిసి పనిచేయడం చాలా అనుకూలంగా ఉంటుంది. బహుశా, ఈ కారణంగానే చాలామంది రచయితలకు ఎక్కువ మంది దర్శకులతో పనిచేసే అవకాశం దొరకదు. కానీ, గణేష్ పాత్రోకు తన సినీ రంగ కలిసి చేసిన ప్రయాణంలో దర్శకులందరూ వైవిధ్యాన్ని కోరుకునే వారే. వెండితెర మీద తమదైన ముద్ర వేదుకున్న వారే. బాల చందర్ తో పాటు, సింగీతం శ్రీనివాసరావు, క్రాంతికుమార్ వంశీ, కోడి రామకృష్ణ, ఇంకా నేటితరం దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఎవరి శైలి వాళ్ళది. తెలుగు వెండితెరపై ఎవరి ప్రత్యేకత వారిది. వారు కోరుకున్న విధంగా, వారి అభిరుచులకు అనుగుణంగా సంభాషణలు రాసి మెప్పించిన ఘనత మాత్రం గణేష్ పాత్రోదే. గణేష్ పాత్రో కథలు, నాటికలు సమకాలీన పరిస్థితులకి, మధ్య తరగతి కుటుంబాలలోని మనుషుల అంతరంగాలు, సంఘర్షణలకు ప్రతి బింబాలుగా నిలుస్తాయి. అందుకే దర్శకులు నిర్మాతలు ఆయన రచనలు ఇష్ట పడ్డారు. ప్రేక్షకులు ఆదరించారు.గణేష్ పాత్రో పేరు చెప్పగానే వెంటనే గుర్తుకు వచ్చే మరో పేరు కె. బాలచందర్. పందొమ్మిది వందల డెబ్భై, ఎనభై దశకాల్లో తెలుగు తెరమీద బాలచందర్, పాత్రో కాంబినేషన్ విజయాల పరంపర కొనసాగించు కుంది. బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన ప్రతి చిత్రానికి తెలుగులో గణేష్‌పాత్రోనే సంభాషణలు రాశారు. బాల చందర్ తమిళ ఆలోచనలకు అచ్చ తెలుగు మాటలను అద్దిన రచయిత గణేష్ పాత్రో. అందుకే కాబోలు బాలు, స్వప్న, జానీ, సుహాసిని, బుచ్చిబాబు, విద్య, బేబీ.. ఈ పాత్రలేవీ కూడా పరభాషా దర్శకుడు సృష్టించినవన్న భావన కలగదు. సినిమాకు స్థానికత అద్దడంలో సంభాషణలది కీలక పాత్ర. బాలచందర్ దర్శకత్వం వహించిన మరో చరిత్ర, గుప్పెడు మనసు, ఆకలి రాజ్యం, రుద్ర వీణ, ఇది కథకాదు లాంటి పలు చిత్రాలు గణేష్ పాత్రోకు మంచి పేరు తెచ్చి పెట్టాయి. దర్శకుడు కే.బాల చందర్‌తో గణేష్‌పాత్రో అనుబంధం విడదీయ రానిది. అందుకేనేమో బాలచందర్ మరణించిన రెండు వారాలకు గణేష్ పాత్రో ఆయనను అనుసరించి వెళ్లడం గమనార్హం. సీనియర్ దర్శకుడు కోడి రామకృష్ణ, గణేష్ పాత్రోల కలయికలో 40 చిత్రాలు తెరకెక్కడం విశేషం. ముఖ్యంగా భార్గవ ఆర్ట్స్ పిక్చర్స్ అధినేత దివంగత ఎస్ గోపాల్ రెడ్డికి ఆస్థాన రచయితగా గణేష్ పాత్రో వ్యవహరించారు. అలాగే, ప్రముఖ దర్శకుడు క్రాంతికుమార్‌తో కలసి పలు చిత్రాలకు పనిచేశారు.గణేష్‌పాత్రో స్వాతి చిత్రానికి 1983లో, రుద్రవీణ చిత్రానికి గాను 1988లో ఉత్తమ నంది అవార్డులను అందుకున్నారు. మయూరి చిత్రానికి గాను ఉత్తమ స్క్రీన్ ప్లే రచయితగా నంది అవార్డును దక్కించు కున్నారు. 2009లో ఆయన అభిమానంగా ప్రేమించే అక్కినేని నాగేశ్వరరావు పురస్కారాన్ని, 2013లో మనసు కవి ఆత్రేయ బిరుదును అందుకున్నారు. గణేష్ పాత్రో విజయ నగరం జిల్లా పార్వతీ పురంలో 1945 జూన్ 22న ఆది లక్ష్మీనారాయణ పాత్రో, సూర్యకాంతం దంపతులకు జన్మించారు. గణేష్ పాత్రో తండ్రి, పార్వతీపురం దగ్గర ఒక చిన్న గ్రామానికి కరణంగా పనిచేసేవారు. గణేష్ ప్రాథమిక విద్య అక్కడే సాగింది. పార్వతీ పురంలో ఉన్నత చదువులు చదువుతూ, నాటకాలలో నటించడం ప్రారంభించారు. పాఠశాల పుస్తకాలతో పాటు సాహిత్యాన్ని కూడా చదవటం ప్రారంభించారు. పీ.యూ.సి పూర్తయిన తర్వాత పై చదువులకు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో చేరారు. అక్కడ విశ్వ విద్యాలయ సాంస్కృతిక సంఘానికి జాయింట్ సెక్రటరీగా నాటకాలు వ్రాయటం, వాటిని రంగస్థలంపై ప్రదర్శించడం ప్రారంభించారు. చిన్నప్పటి నుంచే నాటకాలు రాయడం, నటనపై గణేశ్ పాత్రో ఆసక్తి పెంచుకున్నారు. ‘పావలా’, ‘కొడుకు పుట్టాల’, ‘ఆలోచించండి’ వంటి పలు నాటకాలతో రచయితగా ప్రాచుర్యం పొందారు. ఇందులో ‘కొడుకు పుట్టాల’ నాటకానికి అంతర్జాతీయ పురస్కారం లభిం చింది. ఈ నాటకం పలు భాషల్లో అనువాదం కావడంతో పాటు ఆకాశవాణి, దూరదర్శన్ లలో ప్రసారమై, పాత్రో కు గుర్తింపు తెచ్చాయి. 1970 ప్రాంతంలో రచన ప్రారంభించిన గణేష్ పాత్రో అయిదేళ్ళ కాలంలో ప్రథమ శ్రేణి నాటక కర్తగా పేరు తెచ్చుకున్నారు. రచనలు చాలా తక్కువే అయినా, వ్రాసిన ప్రతి నాటిక, నాటకము రంగస్థలం మీద రక్తి కట్టి రసజ్ఞుల మెప్పు పొందింది. కథా వస్తువును పరి గ్రహించడంలో, కథనంలో, పాత్ర చిత్రణలో, సన్నివేశాల మేళవింపులో, మాటల కూర్పులో నిత్య నూతన పరిమళాన్ని వెదజల్లిన ప్రతిభాశాలి గణేష్ పాత్రో. సంఘటనల ద్వారా సమస్యను శక్తివంతంగా ఆవిష్కరించటం అయన రచనా విధానంలో ప్రత్యేకత. మృత్యుం జయుడు, తెరచి రాజు, తరంగాలు, అసుర సంధ్య నాటకాలూ, కొడుకు పుట్టాల, పావలా, లాభం, త్రివేణి, ఆగండి! కొంచెం ఆలోచించండి మొదలైన నాటికలు తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని దోచుకున్న ఉత్తమ రచనలు. 1970 నుండి 1990ల వరకు అనేక సినిమాలకు సంభాషణలు, కథను సమ కూర్చారు.125కు పైగా చిత్రాలకు కథలు, మాటలను అందించారు. పదిహేనేళ్ళ విరామానంతరం సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాకు సంభాషణలు సమకూర్చారు. “హలో గురూ ప్రేమ కోసమేరా ఈ జీవితం”... నిర్ణయం సినిమాలో పాట రాశారు. అదే ఆయన సంభాషణలు రాసిన చివరి చిత్రం. ఆయన సినీ సంభాషణలు సమకూర్చిన చిత్రాల్లో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, నిర్ణయం, సీతారామయ్య గారి మనవరాలు, రుద్రవీణ, తలంబ్రాలు, ప్రేమించు పెళ్ళాడు, మయూరి, మనిషికో చరిత్ర, గుప్పెడు మనసు, ఇది కథ కాదు, మాపల్లెలో గోపాలుడు ఇలా పలు హిట్ చిత్రాలు ఉన్నాయి.

# మృతుడి కుటుంబానికి మాజీ సర్పంచ్ భరోసా

**- కుటుంబానికి 5,000/- ఆర్థిక సహాయం అందించిన (ఎల్ ఎన్ రెడ్డి):**

తొలిఅడుగు, జూన్ 21 కల్వకుర్తి నియోజకవర్గం (కడ్తాల్ ): కడ్తాల మండల కేంద్రానికి చెందిన నార్లకంటి మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతూ కొద్దిరోజుల క్రితం హైదరాబాద్ ఉస్మానియా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి 5,000/- ఆర్థిక సహాయం అందజేశారు.మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని,అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు తావివ్వకుండా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ఉంటామని,సమాజ శ్రేయస్సే తమ ధ్యేయమని, మండల పరిధిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామని బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. మాజీ సర్పంచ్ వెంట ఇప్పల్ల కృష్ణయ్య,లక్ష్మీ నారాయణ, రామచంద్రయ్య, శేఖర్, నాగార్జున, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.





# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టుపై స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**- సుబేదారి పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కలిసి ధైర్యం చెప్పిన దయాకర్ రావు**

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 21 : శంషాబాద్ విమానాశ్రయంలో హుజురాబాద్ ఎమ్మెల్యే “పాడి కౌశిక్ రెడ్డి” అక్రమంగా అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య..! సీఎం రేవంత్ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నా..ఈ ముఖ్యమంత్రి అక్రమాలను, మంత్రుల అవినీతిని, కాంగ్రెస్ నేతల దుర్మార్గాలను అడుగడుగునా కేటీర్, హరీష్ రావు, కౌశిక్ రెడ్డి లు ప్రశ్నిస్తున్నారు కాబట్టే వారి పై కక్షకట్టి అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఈ కాంగ్రెస్ పాలన వలన రాష్ట్రం దివాలా తీసి మొత్తం అవినీతిమయమైపోయింది. స్థానిక ఎలక్షన్ల జరపకుండా గ్రామాలకు వచ్చే నిధులు ఆగిపోయాయి.రుణమాఫీ సగం చేసి మొత్తం చేశామని మోసం చేస్తున్నారు. స్థానిక ఎలక్షన్లు ఉన్నాయి అని చెప్పి రైతుబంధువేసి ఏదో లబ్ది పొందడానికి రైతులను మోసం చేస్తున్నారు.స్థానిక ఎలక్షన్ల అని చెప్పి ఈ అరెస్టులో పర్వాన్ని కొనసాగించడం ఈ ప్రభుత్వానికి ఎప్పటికీ మంచిది కాదు.నీ హైకమండే నువ్వు ఫెయిల్ అయ్యావ్ అని అంటున్నారు.నా ఈ 40 సంవత్సరాల రాజకీయ అనుభవంలో నీలాంటి దరిద్ర పాలన ఎప్పుడూ చూడలేదు.నాయకత్వం సరిగా లేకనే ఈ ప్రభుత్వం ఫెయిల్ అయిపోయింది. గత ఏడాదిన్నర కాలంగా కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు చేస్తున్న అన్యాయాలపై నిలదీస్తున్న కౌశిక్ రెడ్డిని తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టే కుట్ర అనేక నెలల నుంచి కొనసాగుతూనే ఉంది. ఇలాంటి చిల్లర చేష్టలు, పనికిరాని కేసులు, బీఆర్ఎస్ నేతల సంకల్పాన్ని, మనోధైర్యాన్ని ఎప్పటికీ దెబ్బతీయలేవు.ఇందిరమ్మ రాజ్యమని చెప్పుకునే రేవంత్ ఎమర్జెన్సీని తలపించేలా ప్రశ్నించే గొంతులపై అణచివేత చర్యలతో ప్రజాక్షేత్రంలో అబాసపాలవుతున్నాడు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేని తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే రేవంత్ ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నాడు అసమర్థ ముఖ్యమంత్రి ఆదేశాలతో అరెస్టు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలి.మాకు గౌరవ న్యాయస్థానాలపై సంపూర్ణ నమ్మకం ఉంది. మాపై, మా నేతలపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా అవి కోర్టుల్లో నిలబడే అవకాశమే లేదు. ఎన్ని వందల తప్పుడు కేసులు పెట్టినా రేవంత్ నియంత పాలన పై, బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది.




# ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ అవార్డుల పంపిణీ..

**- నందిగామ కొత్తూరు మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఘన సన్మానం..**

**- 1665 మంది విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలు మరియు సర్టిఫికెట్లు అందజేత..**

**- ఉపాధ్యాయ బృందానికి మెమొంటోలతో సత్కారం..**

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 21 : ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నందిగామ, కొత్తూర్ మండల కేంద్రాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, పదవ తరగతిలో అద్భుత విజయాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. 450కి పైగా మార్కులు సాధించిన బాలబాలికలకు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన 1665 మంది విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు మరియు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.100% శాతం ఉత్తీర్ణత రేటు సాధించిన ఉపాధ్యాయులను 95% శాతం పాస్ శాతం సాధించిన %గ్లానూ% చేగూర్, మేకగూడ పాఠశాలల హెడ్‌మాస్టర్లను మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. 95 శాతం పాస్ రేటుతో పాటు 450కి పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నందున %గ్లానూ% చేగూర్ పాఠశాలను “మండల విజేత”గా గుర్తించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తూర్ ఎం ఈ ఓ కాశిరెడ్డిగూడ తొలి సర్పంచ్ దీనా శంకర్ నందిగామ కొత్తూర్ హెచ్ఎమ్‌లు, ఉపాధ్యాయులు ప్రతినిధులుగా హాజరయ్యారు. ప్రోగ్రామ్ మేనేజర్ మురళీ కృష్ణ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ జగదీష్ కార్తిక్, శ్రీకాంత్, నవ్య, ప్రగతి, తులసి, శృతి, లావణ్య, శ్వేత తదితరులు పాల్గొన్నారు.




# గాజర్ల రవి ఫోటోకి పూలమాలలు వేసి,కన్నీటి నివాళులు

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 21 : కామ్రేడ్ గాజర్ల రవి కుటుంబాన్ని వారి సోదరుడు గాజర్ల అశోక్ ను పరామర్శించిన మాజీ ఎంపీటీసీ వాసాల రామస్వామి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గజర్ల అశోక్, ని వారి స్వగ్రామం వెనిషాలలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ వాసాల రామస్వామి మర్యాదపూర్వకంగా కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి, అమరుడైన గాజర్ల రవి ఫోటోకి పూలమాలలు వేసి,కన్నీటి జోహార్లు తెలుపుతూ నివాళులు అర్పించారు. తదనంతరం వారు మాట్లాడుతూ.. సమసమాజ స్థాపన కోసం పోరాటం చేశినా గజర్ల రవి కి జోహార్లు తెలుపుతున్నామన్నారు. ఉన్న ఊరిని కన్న వాళ్ళని వదిలి ఈ సమాజమే నా తల్లిదండ్రులు అంటూ,సమాజ విముక్తి తన ముందున్న కర్తవ్యం అని అడవి బాట పట్టరన్నారు. మావోయిస్ట్ ఉద్యమంలో దశాబ్దాల కాలం పనిచేసి సమసమాజ స్థాపన కోసం అమరులయ్యారని ఇ సందర్భంగా పేర్కొన్నారు. వాసాల రామస్వామి తో పాటు కుమార్ యాదవ్, అజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా యోగా డే



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 21 : వన్ ఎర్త్.. వన్ హెల్త్ థీమ్‌తో ఈ సారి యోగా డే జరుపుకుంటున్నాం. ప్రపంచంతో మనం అనుసంధానం కావడానికి యోగా ఉపయోగపడుతుంది. అంతర్జాతీయ యోగ దినోత్సవాణ్ణి పురస్కరించుకొని బిజెపి ఇల్లందకుంట మండల కేంద్రంలో రైతు వేదిక లో యోగ డే ను సెలబ్రేట్ చేయడం జరిగింది. అనంతరం ఇల్లందకుంట బిజెపి మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ 21/06/25 రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రపంచ దేశాలలో 100 దేశాలలో ఈ యొక్క యోగా డేను సెలబ్రేట్ చేస్తున్నారు. యోగ మానవాళికి ఆదర్శంగా వ్యక్తి యొక్క ఆరోగ్యం మరియు ఆలోచనలను సత్ప్రవర్తన కలిగే విధంగా వ్యక్తిని మారుస్తుంది యోగ ఆసనాల ద్వారా ఆయుషు మరియు ఆరోగ్యం మానవ ఆరోగ్యానికి యోగ ఎంతగానో సహకరిస్తుంది.ఈ కార్యక్రమంలో యోగ గురువు శ్యామ్ జీ,కార్యక్రమ కన్వీనర్ రావుల విజయ్ బాబు, కో కన్వీనర్ గుత్తికొండ రాంబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త శ్రీనివాస్,అబ్బిడి తిరుపతి రెడ్డి, కంకణాల సురేందర్ రెడ్డి,ఎండీ షఫీ, తాళ్ల పాపిరెడ్డి,నల్ల దేవేందర్ రెడ్డి, మురహరి గోపాల్,మట్ట పవన్ రెడ్డి, ఇంగ్లే రమేష్, చదువు సాయిరెడ్డి, మద్దూరి మల్లేష్,కొక్కుల దేవేందర్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, ఇరువాల రమేష్, శ్రీరాముల రమేష్,రవీందర్, స్వామి దాస్,శీలం సాయిప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బోనాల పండగ





తొలి అడుగు, ఇల్లంతకుంట, జూన్ 21 : ఇల్లంతకుంట, బూజునూరు ,సీతంపేట గ్రామాల ప్రజలను చల్లంగా చూడు తల్లి అని ముదిరాజ్ కులస్తులు అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లికి బోనాలను సమర్పించారు. ప్రతి సంవత్సరం జరుపుకునే ఉత్సవాలలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని బూజునూరు సీతంపేట గ్రామాలకు చెందిన ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మతల్లి బోనాల జాతరను కనుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి పెద్దమ్మ తల్లి బోనాలను తీసుకొని వచ్చి పెద్ద మొత్తంలో మహిళలు డప్పు చప్పుల మధ్య నృత్యాలు చేస్తూ గ్రామపురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పెద్దమ్మ తల్లికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ:%-% ప్రతి సంవత్సరం మాదిరిగానే బూజునూరు ,సీతంపేట గ్రామలా ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఈరోజు పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించడం జరిగిందని గత సంవత్సరం 20 లక్షల రూపాయలతో పెద్దమ్మతల్లి ఆలయాన్ని నిర్మించుకోవడం జరిగిందని, ఆ పెద్దమ్మ తల్లి కృపా కటాక్షాలు సీతంపేట, బూజునూరు గ్రామాల ప్రజలపై ఉండి సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు కుంటలు నిండుకుండలా ఉండి మత్స్య సంపద పెరిగి మత్స్యకారులకు లాభ కలగాలని గ్రామంలోని పాడిపంట గోడ్డుగోదా చల్లగా ఉండి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆ పెద్దమ్మ తల్లిని కోరుకుంటూ ముగ్గులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో బూజునూరు, సీతంపేట, గ్రామము ముదిరాజ్ కులస్తుల తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి పైన రేవంత్ సర్కార్ కక్షగట్టి అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు

- ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడే సవాలే లేదు .
- రేవంత్ సర్కార్ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కౌశిక్ రెడ్డి పైన కక్షకట్టరు
- బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు చాతల రంజిత్



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 21 : అక్రమ కేసులు పెట్టి ప్రజల కోసం ప్రశ్నించే నాయకుడిని గొంతు నొక్కేయాలని చూస్తే కేసులకు భయపడే వ్యక్తి కాదు కౌశిక్ రెడ్డి ప్రజల కోసం నిలబడే ఒక శక్తి హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గుండేడు గ్రామంలో క్వారీ యాజమానీ మనోజ్ రెడ్డి గుండెడు గ్రామ దేవాలయానికి 25 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చి 15 లక్షలు ఇచ్చి మిగిలిన డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడితే ఆ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని ఆశ్రయించగా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ గురించి తనతో మాట్లాడగా మనోజ్ రెడ్డి తన ఇష్టానుసారంగా మాటలు వదిలి ఎమ్మెల్యేని అవమానించినట్టు మాట్లాడారు. క్వారీ మాఫియా బీభత్సం వల్ల పంటల నాశనం, శబ్దా కాలుష్యం, పశువుల హానీ, ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఇలాంటి అక్రమాలను ప్రశ్నించినందుకు అక్రమ కేసులా? మీ రాజకీయ కక్ష సాధింపులకు మా సమాధానం ధైర్యంగా, నిజాయితీగా ఎదురుకుంటాం . అక్రమంగా అరెస్ట్ చేసిన కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు .

# అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈశా ఫౌండేషన్ ప్రత్యేక కార్యక్రమం




తొలిఅడుగు, జనగామ,జూన్ 21 : బచ్చన్‌పేట్‌లోని కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగా మరియు ధ్యాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు యోగ నమస్కారం, నాడి శుద్ధి, సద్గురు రూపొందించిన మిరాకిల్ ఆఫ్ మైండ్ మెడిటేషన్‌లో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ గీతా, ఉపాధ్యాయురాలు మమతతో పాటు ఇతర ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రోత్సహించడం విశేషం. కార్యక్రమాన్ని నిర్వహించిన ఈశా వాలంటీర్లు మాట్లాడుతూ, ఏ విద్యాసంస్థ అయినా లేదా ఇతర సంస్థలు ఉచిత యోగా సెషన్‌ల కోసం ఈశా ఫౌండేషన్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఉచిత యోగా సెషన్ కోసం, రవి (8099724409)ను సంప్రదించవచ్చున్నారు.

# గిరిజనుల భూముల అక్రమ భూసేకరణకు ..అన్ని తానై నడిపిస్తున్న సింగరేణి

- అక్రమ భూ సేకరణకు ప్రయత్నం
- సమావేశం అని పిలిచి సంతకాలు చెయ్యాలన్న అధికారులు.
- మణుగూరు ఓసీ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో తతంగం.
- జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందిచాలి:: ఆదివాసీ సేన,ఆదివాసీ సింగరేణి ల్యాండ్ లూజరు అసోసియేషన్.



తొలిఅడుగు, మణుగూరు, జూన్ 21 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గతంలో సింగరేణి కాలరీస్ మణుగూరు ఓపెన్ కాస్ట్ విస్తరణ కొరకు తిర్లాపురం మరియు మణుగూరు రెవిన్యూ గ్రామలలో భూములను సేకరించుట కొరకు అధికారులు రెండు సార్లు పీసా గ్రామ సభలను నిర్వహించినారు.ఇట్టి గ్రామ సభలో గతంలో అనేక సార్లు మా భూములు ఇచ్చినాము,మాకు ఎటువంటి న్యాయం జరగలేదు మా యొక్క చట్టపరమైన హక్కులను మరియు పరిహారం,ఉద్యోగం ఇవ్వలసినదిగా గ్రామసభలో కోరినారని .అందుకు సంబంధిత అధికారులు ఒప్పుకోకపోవడంతో గిరిజన రైతులు పీసా గ్రామ సభలో మా యొక్క భూములు ఇవ్వడానికి సిద్ధంగాలేమని అనుమతి నిరాకరించినారు.3వ సారి తిర్లాపురం రెవిన్యూ గ్రామంలో తేది.30.04.2025 న నిర్వహించగా రైతులు మరల భూసేకరణకు అనుమతిని నిరాకరించినారని.భూ సేకరణ చట్టం 2013,సెక్షన్ 41(1)(2)(3) ప్రకారం షెడ్యూల్ ప్రాంతంలో భూసేకరణకు పీసా గ్రామసభ అనుమతి తప్పనిసరి అయినందున మరల గ్రామసభలో అనుమతి రాదు అని భావించిన అదికారులు పీసా గ్రామసభకు ఎటువంటి నోటిసులు ఇవ్వకుండా,పీసా గ్రామసభను నిర్వహించకుండా ఈ రోజు తేది.21.06.2025 న అక్రమంగా భూ సేకరణ అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , యూనిట్-, పాల్వంచ మరియు తహాశీల్దార్, మణుగూరు వారు అక్రమంగా మణుగూరు రెవిన్యూ గ్రామంనకు సంబంధించిన గిరిజన రైతులను సమావేశం అని పిలిచి సింగరేణి కాలరీస్,మణుగూరు ,ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం నందు గల సర్వే డిపార్ట్మెంట్ గదిలో మీరు హాజరు అయినట్టు సంతకాలను చేయండి అని చెప్పి, పీసా గ్రామ సభ తీర్మానం పుస్తకం నందు మరియు ఇతర కాగితాలపై అక్రమంగా సంతకాలను చేపించినారని,సంతకాల అనంతరం తహాశీల్దార్, మణుగూరు వారు కుడా,ఇప్పుడు మీరు పీసా గ్రామ సభకు హాజరు అయి ఆమోదం తెలిపినట్టుగా సంతకాలు చేసినారు అని,ఇక పీసా గ్రామసభ అయిపోయినది అని తెలిపినారని తెలుపుతూ..ఇది చట్ట విరుద్ధం అని,అక్రమంగా భూ సేఖరణ చయ్యాలనుకుంటున్న అధికారులపై చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,ఈ విషయంను జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేస్తామని సోడే రవికుమార్,కోడి నాగరాజు,కుంజా ఆనంద్,కాటిబోయిన నరసింహ రావు తెలిపారు.





## జనగామ పట్టణంలో యోగా డే సందర్భంగా దుర్గమ్మ గుడి దగ్గర ఉదయం 6 గంటలకు బిజెపి ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం





తొలిఅడుగు, జనగాం, జూన్ 21 : జనగామ పట్టణంలో యోగా డే సందర్భంగా దుర్గమ్మ గుడి దగ్గర ఉదయం 6 గంటలకు బిజెపి ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ డాక్టర్ కర్నల్ బిక్షపతి డాక్టర్ అంజిరెడ్డి డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి శివరాజ్ యాదవ్ పిట్టల సత్యం పెద్దోజు జగదీష్ దూసర శివకృష్ణ సూరజ్ హరిప్రసాద్ తోకల హరీష్ మా శెట్టి నరేష్ వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంగరంగ వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు






తొలిఅడుగు, రంపచోడవరం, జూన్ 21: రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో ఇందుకూరుపేట ప్రభుత్వ పాఠశాల గ్రౌన్డ్ నందు మండల ఎంపీడీఓ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం అంగరంగా వైభవంగా జరిగింది ఈ కార్యక్రమం లో న్ఆర్జీస్ సిబంది సచివాలయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని యోగ విశిష్టతను తెలియచేసారు...ఈ కార్యక్రమం లో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు పాల్గొనగ జనసేనపార్టీ అధ్యక్షులు చారపు వెంకటరాయుడు మాట్లాడుతూ జీవాత్మను పరమాత్మలో అనుసంధానించే ప్రక్రియ, మానసిక ఒత్తిళ్లను దూరం చేస్తూ...ఆనందాన్ని,శారీరక సంపదనిచ్చే దివ్య ఔషధం యోగా. అందరి జీవితంలో యోగా భాగం కావాలి. ప్రతి ఒక్కరికి 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు...ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ఐనవిల్లి భద్రం, ,కోండ్ల సురేష్ రెడ్డి, మట్టా సందీప్, మీడియా కోఆర్డినేటర్ దుర్గ ప్రసాద్,పాల్గొనగ టీడీపీ మండల అధ్యక్షులు మారిశెట్టి వెంకటేశ్వరావు(బుజ్జి)పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లలో క్షీణత

న్యూఢిల్లీ, తొలిఅడుగు,: పన్ను వసూళ్లు తగ్గుముఖం పట్టాయి. దేశ ఆర్థిక వ్యవస్థ ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.4.59 లక్ష కోట్ల నికర ప్రత్యక్ష పన్ను వసూలయ్యాయి. క్రితం ఏడాది ఇదే సమయంలో వసూలైన రూ.4.65 లక్షల కోట్లతో పోలిస్తే 1.39 శాతం తగ్గాయని పేర్కొంది. అడ్వాన్స్ ట్యాక్స్ వసూళ్లు మందగించడం, అధికంగా రిఫండ్లు చెల్లింపులు జరపడం వల్లనే తగ్గాయని కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.

## దానిమ్మ ఆకులను ఇలా తీసుకుంటే చాలు..




తొలిఅడుగు, దానిమ్మ ఆరోగ్యానికి చాలా మంచిది.. అలాంటి దానిమ్మ మాత్రమే కాదు ఆకులు కూడా చాలా మంచివని నిపుణులు చెబుతున్నారు.. దానిమ్మ గింజలలో ఎన్నో పోషకాలు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.. ఈ ఆకులను ఎలా తీసుకుంటే మంచి ఫలితాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. దానిమ్మ ఆకులలో కూడా చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ ప్రయోజనాల గురించి మనలో చాలా మందికి తెలియదు.. ఈ ఆకులను తీసుకోవడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.. ఆకులను, దానిమ్మ బెరడును ఉపయోగిస్తున్నారు. చలికాలంలో జలుబు, దగ్గు సమస్య ఎక్కువగా వేధిస్తూ ఉంటుంది.. ఐదు లేదా ఆరు ఆకులను తీసుకొని నీటితో శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి.. ఒక గిన్నె తీసుకొని ఒక గ్లాస్ నీళ్లు పోసుకొని ఆకులు వేసి బాగా మరిగించి పక్కన పెట్టుకోవాలి.. ఆ నీటిని వడగట్టి ఉదయం, సాయంత్రం తీసుకుంటే దగ్గు, జలుబు నుండి ఉపశమనం కలుగుతుంది.. నిద్రలేమి సమస్యలతో బాధపడేవారు రాత్రి పడుకోవటానికి అరగంట ముందు దానిమ్మ ఆకుల కాషాయం తాగితే ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా నిద్ర పడుతుంది. అంతేకాకుండా అధిక బరువు సమస్య, చెడు కొలెస్ట్రాల్ తొలగిపోతుంది.. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. చర్మ సమస్యలు తగ్గిపోతాయి.. అలాగే నోటి సమస్యలు కూడా మయం అవుతాయి.. మలబద్దకం, గ్యాస్ సమస్యలు కూడా తగ్గిపోతాయి.. దానిమ్మ పండ్లు కూడా ఆరోగ్యానికి మంచిదే..

## రోడ్డు ప్రమాదం లో మహిళ మృతి



తొలిఅడుగు, ప్రకాశం జిల్లా, జూన్ 21 : ప్రకాశం జిల్లా,బేస్తవారిపేట మండలం పూసలపాడు గ్రామ సమీపంలో క్రాంతి ట్రాన్స్ పోర్ట్ లారీని వెనకనుంచి కారు ఢీకొట్టిన సంఘటనలో ఓ మహిళ మృతి మరో ముగ్గురికి గాయాలయ్యాయి గాయపడ్డ వారందరిని స్థానిక కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు అందరూ పొన్నూరుకు చెందినవారుగా పోలీసులు గుర్తించారు. వ్యక్తిగత పనులపై వీరు నంద్యాలకు వెళు తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కాజిపేట్ రైల్వే కోర్టు కీలక తీర్పు న్యాయం గెలిచింది!




**– కౌశిక్ రెడ్డి కి కాజీపేట రైల్వే కోర్ట్ లో బేలు మంజూరు**

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 21 : తప్పని కేసులపై సత్యం నిలబడింది!హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని అరెస్ట్ చేయొద్దని కోర్టు స్పష్టం చేసింది.బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఇచ్చిన ఆదేశాలు%ొ% న్యాయ వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకాన్ని ఇచ్చాయి! సత్యాన్ని మాట్లాడే నాయకుడిని మోసం చేయలేరు ప్రజల గుండెల్లో పదిలంగా నిలిచిన నేతను వంచించలేరు పోరాటానికి కౌశిక్ రెడ్డి సింహనాదం! ఇది కేవలం బెయిల్ కాదు ఇది ప్రజాస్వామ్యంపై నమ్మకం గెలిచిన రోజు.

## బుల్లెట్ ప్రూఫ్ కారు కొనాలంటే ఎవరి అనుమతులు కావాలి...?

తొలిఅడుగు,:ఇప్పుడు వాహనాన్ని బుల్లెట్ ప్రూఫ్ చేయడానికి ఎలాంటి అనుమతులు అవసరమో తెలుసుకుందాం. మీరు బుల్లెట్ ప్రూఫ్ వాహనం కొనుగోలు చేయాలంటే ముందుగా మీరు జిల్లా మేజిస్ట్రేట్, ఎస్పీ పోలీస్, హోం మంత్రిత్వ శాఖ నుండి అనుమతి తీసుకోవాలి. మీరు లగ్జరీ లేదా పెద్ద వాహనాన్ని బుల్లెట్ ప్రూఫ్ తయారీకి సెలబ్రిటీ అయినా, రాజకీయ నాయకుడైనా ప్రతిరోజూ చాలా మందికి హత్య బెదిరింపులు వస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో ఈ వ్యక్తులు తమ భద్రత కోసం బుల్లెట్ ప్రూఫ్ కార్లను ఉపయోగిస్తారు. రాజకీయ నాయకులు, నటులు, చాలా మంది బుల్లెట్ ప్రూఫ్ కార్లలో ప్రయాణిస్తుంటారు. ఈ బుల్లెట్ ప్రూఫ్ కార్లు ఎలా తయారు చేస్తారు అనే ప్రశ్న మీ మనసులో ఎప్పుడైనా వచ్చిందా..? దీనితో పాటు, ఒక పెద్ద ప్రశ్న ఏమిటంటే, ఒక వ్యక్తి తన కారును బుల్లెట్ ప్రూఫ్ కారు కొనాలంటే ఎంత ఖర్చు అవుతుంది. బుల్లెట్ ప్రూఫ్ గా తయారు చేసిన తర్వాత మీ కారు ఎంత బలంగా ఉంటుందంటే, ఎలాంటి వారు అయినా ఏమి చేయలేరు. కారు హ్యాండ్ గ్రెనేడ్ల నుండి ఏకే-47 వరకు దాడులను తట్టుకోగలదు. ఏదైనా సాధారణ కారును బుల్లెట్ ప్రూఫ్ గా మార్చడానికి కారు అసలు నిర్మాణం మారిపోతుంది. కారును బలంగా తయారు చేయడంతో పాటు, విండో గ్లాస్, ఇంటీరియర్ వైరింగ్ కూడా మారుస్తారు.



## లవంగాలను ఇలా తీసుకుంటే ఆ సమస్యలన్నీ మాయం..

తొలిఅడుగు, : మన వంట గది ఒక వైద్యశాల అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. ప్రతి వస్తువుతో ఎన్నో రోగాలను నయం చెయ్యవచ్చు అని నిపుణులు చెబుతున్నారు. ఇందులో పవర్ ఫుల్ యాంటీ ఆక్సిడెంట్స్, యూజీనాల్ ఉంటాయి.ఇది ఓ రకమైన యాంటీ ఆక్సిడెంట్, ఇది శరీరాన్ని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడేందుకు హెల్ప్ చేస్తుంది. లవంగాల వల్ల కలిగే ఉపయోగాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. అధిక బరువు తో బాధపడేవారికి ఇవి బెస్ట్ చాయిస్.. బరువు తగ్గడానికి బాగా హెల్ప్ చేస్తుంది.అలాగే క్యాన్సర్, మధుమేహం, పంటి నొప్పి, కడుపుపూతల వంటి సమస్యలు దూరమవుతాయి.. నోటి సమస్యలను దూరం చేస్తుంది..యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్స్, మన రక్తాన్ని క్లీన్, హెల్దీగా చేయడంలో హెల్ప్ చేస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. అంతేకాదు .. లవంగాల్లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పెప్టిక్ అల్సర్ వల్ల వచ్చే మంటను తగ్గించేందుకు సహాయపడుతుంది. క్యాన్సర్స్‌తో పోరాడడంలో హెల్ప్ చేస్తాయి. లవంగాల్లోని ఎల్లాజిక్ యాసిడ్ సమ్మేళనాలు క్యాన్సర్ అభివృద్ధిని నిరోధించడంలో సాయపడతాయి.. యూజినాల్, యాంటీ ఆక్సిడెంట్, డైటరీ ఫైబర్, విటమిన్స్ ఉన్నాయి. ఇవి జీవక్రియని పెంచి, కేలరీలను వేగంగా బర్న్ చేస్తాయి.. దాంతో త్వరగా బరువు తగ్గుతారు.. ఇంకా ఎన్నో సమస్యలను దూరం చేస్తుంది..



## పాలసీదారుడు, నామినీ మరణిస్తే బీమా సొమ్ము వస్తుందా...?


మన గళం :రోడ్డు ప్రమాదాలు, విషాదాలు కుటుంబాలు ఒకేసారి ఎక్కువ మంది సభ్యులను కోల్పోయే పరిస్థితికి దారితీస్తాయి. అలాంటి సందర్భాలలో బీమా డబ్బును ఎలా క్లెయిమ్ చేయవచ్చు. మొదటి హక్కు ఎవరికి లభిస్తుంది? అనే అనుమానం అందరికీ ఉంటుంది. భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) ప్రకారం పాలసీదారుడు, నామినీ ఒకే ప్రమాదంలో మరణిస్తే బీమా కంపెనీ పాలసీదారుడి తర్వాత నామినీ మరణించినట్లు భావించాల్సి ఉంటుంది. ఈ సందర్భంలో నామినీకు సంబంధించిన చట్టపరమైన వారసులు క్లెయిమ్‌కు అర్హులుగా పరిగణిస్తారు. బీమా సంస్థ నిబంధనలు, నిర్దిష్ట పాలసీని బట్టి తుది నిర్ణయాలు మారవచ్చు. అయితే ఈ సూత్రం సాధారణంగా వర్తిస్తుంది. చట్టపరమైన వారసులు వీరే : హిందూ వారసత్వ చట్టం ప్రకారం (పురుష పాలసీదారునికి) ప్రాధాన్యతకు చట్టపరమైన క్రమం ప్రకారం భార్య, కుమారులు, కుమార్తెలు, తల్లి. కొడుకు లేదా కుమార్తె మరణిస్తే పాలసీదారుడి మనవరాళ్ళు బీమా డబ్బును క్లెయిమ్ చేసుకోవచ్చు. పైన పేర్కొన్న వారసులు లేకుంటే, 'క్లాస్ 2 వారసులు' పరిగణిస్తారు. వీరిలో తండ్రి, సోదరులు, సోదరీమణులు, మేనల్లుళ్లు, మేనకోడళ్ళు, తాతామామలు, ఇతరులు ఉన్నారు. పాలసీదారునికి క్లాస్ 1 లేదా క్లాస్ 2 లో వారసులు లేకుంటే తండ్రి లేదా తల్లి వైపు నుండి బంధువులు వంటి విస్తృత కుటుంబం ఆ మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. చట్టపరమైన వారసుడు కనుగొనకపోతే బీమా మొత్తం ప్రభుత్వానికి బదిలీ చేస్తారు.

## పిల్లల భవిష్యత్‌కు ఇన్సూరెన్స్ ముఖ్యం...పెరుగుతున్న ఆదరణ...

తొలిఅడుగు,: భారతీయ దిగ్గజ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ బజాజ్ అలయంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఓ కీలక సర్వే నిర్వహించింది. పిక్సిస్ గ్లోబల్, క్వాల్స్.ఏఐ భాగస్వామ్యంతో చేపట్టిన 'బజాజ్ అలయంజ్ లైఫ్ ఉమెన్ టర్మ్ సర్వే' ఆసక్తికర అంశాలను వెలుగులోకి తెచ్చింది. దేశంలోని మెట్రో, ప్రథమ, ద్వితీయ శ్రేణి నగరాల నుండి వెయ్యి మందికి పైగా ఉద్యోగినులు, స్వయం ఉపాధి పొందుతున్న మహిళలు ఈ సర్వేలో పాలుపంచుకున్నారు. ఆర్థిక ప్రాధాన్యతలలో మార్పులు : మహిళల ఆర్థిక ప్రాధాన్యతలలో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నట్లు సర్వే స్పష్టం చేసింది. పిల్లల భవిష్యత్తు, వారి విద్యా వ్యయాలు, ఆరోగ్యం ముఖ్యమైన అంశాలుగా మారాయి. పిల్లల భవిష్యత్తు రక్షణకు ఆర్థిక సాధనాలలో టర్మ్ ఇన్సూరెన్స్‌కు మహిళలు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆరోగ్య సంబంధిత రిస్కులపై వారిలో అవగాహన పెరిగినట్లు ఇది సూచిస్తుంది. వైద్యపరమైన అనూహ్య ఖర్చుల వల్ల తమ కుటుంబ పొదుపు తీవ్రంగా దెబ్బతింటుందని 53 శాతం మంది మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. క్రిటికల్ ఇల్‌నెస్ కవరేజీకి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని 87 శాతం మంది పేర్కొన్నారు. తమ టర్మ్ ప్లాన్‌లో అంతర్గతంగా హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలు తప్పనిసరిగా ఉండాలని 50 శాతం మంది తెలిపారు. పిల్లల చదువు ప్రయోజనాలు టర్మ్ ప్లాన్‌లో భాగంగా ఉండాలని మహిళలు ఆకాంక్షిస్తున్నారు. ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్న మహిళలు, బీమాను కేవలం జీవిత రక్షణకు మాత్రమే పరిమితం చేయకుండా, దీర్ఘకాలిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి ఉపయోగపడే సాధనంగా పరిగణిస్తున్న విషయాన్ని ఈ సర్వే ధృవీకరిస్తుంది.

## మొలకలతో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు...

తొలిఅడుగు,: సాధారణంగా ఎవరైనా ఆరోగ్యంగా, అందంగా ఉండాలని కోరుకుంటారు. అయితే అనుకున్నంత మాత్రం అందరికీ ఇది సాధ్యపడదు. దీని కోసం చేయాల్సిన పనులతో పాటు తినాల్సిన ఆహార పదార్థాలు కూడా ఉంటాయి. అయితే ఆరోగ్యం మరియు అందం రెండూ కావాలంటే ఏం చేయాలి? ఏం తినాలి? అనుకుంటున్నారా? అయితే ఇది చూసేయండి. హెల్త్ బావుండాలంటే తప్పనిసరిగా వ్యాయామం చేయాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎవరికైనా శారీరక శ్రమ లేకపోతే ఆరోగ్యంగా ఉండటం కొంచెం కష్టమేనట. అలాగే తినే పదార్థాల్లో కూడా మంచి పోషకాలు ఉండే వాటిని తీసుకోవాలని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే మొలకలు తినడం వలన అందం, ఆరోగ్యం రెండూ సాధ్యమేనని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మొలకలను ప్రతి రోజూ ఉదయం లేక సాయంత్రం సమయంలో తీసుకోవడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు. మన శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు ఈ మొలకల్లో ఉన్నాయట. బాడీకి కావాల్సిన వివిధ రకాల విటమిన్లు, మెగ్నీషియం, రాగి, ఐరన్ మరియు పొటాషియం వంటి మినరల్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. బరువు తగ్గడంలో మొలకలు కీలక పాత్ర పోషిస్తాయి. వీటిలో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి.



అదేవిధంగా రక్త ప్రవాహంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ స్థాయిని కూడా తగ్గిస్తుంది. కంటి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మెదడు పనితీరు మెరుగ్గా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మొలకలను తినడం వలన ఎర్ర రక్తకణాల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని తెలుస్తోంది. అదేవిధంగా మొలకలను తినడం వలన శరీరానికి కావాల్సిన విటమిన్ -సి తో పాటు ఇనుము, జింక్ వంటి పోషకాలు అందుతాయి

## మామిడికాయ ఆ వ్యాధికి దివ్యౌషధం..!

తొలిఅడుగు,:వేసవిలో పండిన మామిడిపండు చాలా రుచిగా ఉంటుంది. కానీ పచ్చి మామిడిలో అనేక ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. అందుకే వేసవిలో మామిడి పండ్లను తినడానికి ఇష్టపడతారు.పచ్చి మామిడిలో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. పచ్చి మామిడిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, ఫైబర్, కాపర్, పొటాషియం, సోడియం వంటి పోషకాలు ఉన్నాయని గత సంవత్సరాలుగా వ్యవసాయ విజ్ఞాన కేంద్రం నియామత్‌పూర్‌లో పని చేస్తున్న హోమ్ సైన్స్ నిపుణుడు డాక్టర్ విద్యా గుప్తా తెలిపారు. పచ్చి మామిడి వల్ల అనేక రకాల వ్యాధులను దూరం చేస్తుందని ఆయన అన్నారు. ఉదర వ్యాధులకు పచ్చి మామిడి దివ్యౌషధం: డాక్టర్ విద్యా గుప్తా మాట్లాడుతూ పచ్చి మామిడిలో ఉండే విటమిన్ సి వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల మన శరీరాన్ని అనేక రకాల అంటు వ్యాధుల నుండి దూరంగా ఉంచుతుంది. అంతే కాదు, పచ్చి మామిడి కడుపుకు కూడా చాలా మేలు చేస్తుంది. ఇది మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను కూడా బలపరుస్తుంది. పచ్చి మామిడి కడుపులో ఎసిడిటీ సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పచ్చి మామిడి కంటికి మేలు చేస్తుంది : పచ్చి మామిడిపండు తింటే ఎముకలు దృఢంగా ఉంటాయని డాక్టర్ విద్యా గుప్తా తెలిపారు. నిజానికి ఇందులో కాల్షియం పుష్కలంగా లభిస్తుంది. ఎముకలు ఆరోగ్యంగా మరియు దృఢంగా ఉండటానికి ఇది చాలా అవసరం. దీని రెగ్యులర్ వినియోగం ఎముక సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పచ్చి మామిడి ఎండాకాలం నుండి వడదెబ్బ నుండి రక్షిస్తుంది అని డాక్టర్ విద్యా గుప్తా తెలిపారు . పచ్చి మామిడి పన్నాను వినియోగిస్తే, హీట్ స్ట్రోక్ నుండి రక్షించడంలో ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుంది. మీరు పచ్చి మామిడికాయ పచ్చడిని కూడా తినవచ్చు.



# ఊటీలో మోహన్ లాల్ విలాసవంతమైన గెస్ట్ హౌస్...



తొలిఅడుగు, :ప్రముఖ మలయాళ నటుడు మోహన్ లాల్‌కు ఊటీలోని లవ్‌డేల్ అనే ప్రశాంతమైన ప్రాంతంలో 'హైడ్ అవే' పేరుతో ఒక విలాసవంతమైన విడిది గృహం ఉంది. దశాబ్దం క్రితం కుటుంబ సభ్యులతో గడిపేందుకు నిర్మించుకున్న ఈ ఇంటిని ఇప్పుడు సాధారణ ప్రజలు కూడా అద్దెకు తీసుకునే సౌకర్యం కల్పించారు. ఆరు నుంచి తొమ్మిది మంది వరకు సౌకర్యవంతంగా బస చేసేందుకు వీలుగా ఇందులో మూడు బెడ్‌రూమ్‌లు ఉన్నాయి. నగర జీవితపు రణగణ ధ్వనులకు దూరంగా, ప్రకృతి సౌందర్యం నడుమ సేదతీరాలనుకునే వారికి ఇది చక్కని ఎంపిక. ఈ ఇంటిని లక్స్ అన్‌లాక్ అనే వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. ఇక్కడ బస చేసేవారు, 25 ఏళ్లుగా మోహన్ లాల్ కుటుంబానికి సేవలందిస్తున్న ప్రత్యేక చెఫ్ తయారుచేసిన రుచికరమైన కేరళ వంటకాలను ఆస్వాదించవచ్చు. అలాగే, మోహన్ లాల్ సినీ ప్రస్థానానికి సంబంధించిన జ్ఞాపకాలు, కార్టూన్లు ఇంటి అలంకరణలో భాగంగా ఉన్నాయి. ఆహ్లాదకరమైన తోట, ఫైర్‌ప్లేస్ ఉన్న ఫ్యామిలీ రూమ్, 'మరక్కార్', 'బారోజ్' వంటి చిత్రాలలో ఉపయోగించిన నమూనా తుపాకులతో కూడిన 'గన్ హౌస్' కూడా ఈ ఇంటిలో ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయి.

# చిరంజీవితో స్పెషల్ సాంగ్‌లో స్టెప్పులేసేది ఈ అమ్మడే..



తొలిఅడుగు, మెగాస్టార్ చిరంజీవి ఇప్పటికీ కుర్ర హీరోలకు పోటీ ఇస్తూ సినిమాలు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. వాల్తేరు వీరయ్య లాంటి హిట్ తర్వాత చిరంజీవి నటించిన బోళాశంకర్ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. మెహర్ రమేష్ దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. మెగాస్టార్ చిరంజీవి.. జెట్ స్పీడ్ లో సినిమాలు చేస్తున్నారు. బోళాశంకర్ లాంటి ఫ్లాప్ సినిమా తర్వాత చిరంజీవి ఇప్పుడు విశ్వంభర సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సోసియో-ఫాంటసీ కాన్సెప్ట్ తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు దర్శకుడు వశిష్ట. . యూవి క్రియేషన్స్ బ్యానర్‌పై వి. వంశీ కృష్ణ రెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి, విక్రమ్ రెడ్డి నిర్మిస్తున్నారు. చిరంజీవి, ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తారని అంచనా. ఈ సినిమాలో ఆయన సరికొత్త అవతారంలో దర్శనమిస్తారని, హనుమాన్ భక్తుడిగా ఉండే పాత్రలో నటిస్తున్నారని టాక్. ఇక ఈ సినిమాలో త్రిష కృష్ణన్, అషికా రంగనాథ్, రమ్య పసుపులేటి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు చిరంజీవి.సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకున్న అనిల్ రావిపూడి ఇప్పుడు చిరంజీవితో సినిమా చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమా ఇప్పటికే సెకండ్ షెడ్యూల్ కూడా పూర్తి చేసుకుంది. అలాగే ఈ సినిమాలో నయనతార హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాలో చిరంజీవి వింటేజ్ లుక్ లో కనిపించనున్నారు. అదేవిధంగా ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయనున్నారు. ఇదిలా ఉంటే విశ్వంభర సినిమాలో భీమ్స్ ఓ స్పెషల్ సాంగ్ కు కంపోజ్ చేయనున్నారని ఇప్పటికే టాక్ వినిపిస్తుంది. సినిమాకు కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఒక్క స్పెషల్ సాంగ్ కు మాత్రం భీమ్స్ మ్యూజిక్ అందిస్తున్నారని తెలుస్తుంది. ఇక ఈ స్పెషల్ సాంగ్ కోసం కన్నడ బ్యూటీని రంగంలోకి దింపుతున్నారని తెలుస్తుంది. ఆమె ఎవరో కాదు అందాల భామ నిశ్వికా నాయుడు. ప్రభుదేవాతో కలిసి 'హితలకా కరిబయడా మావ' అంటూ సోషల్ మీడియాను ఊపేసింది. ఈ సాంగ్ తో ఈ అమ్మడు విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఇప్పుడు మెగాస్టార్ కోసం ఆమెను రంగంలోకి దింపుతున్నారని తెలుస్తుంది. త్వరలోనే దీని పై పూర్తి క్లారిటీ రానుంది.

# నా శరీరం... నా ఇష్టం : శృతిహాసన్

తొలిఅడుగు,టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ చిత్ర పరిశ్రమలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శృతిహాసన్, తన వ్యక్తిగత విషయాలపై ఎప్పుడూ ముక్కుసూటిగా వ్యవహరిస్తారు. ముఖ్యంగా కాస్మెటిక్ సర్జరీల విషయంలో తన అభిప్రాయాలను నిర్భయంగా పంచుకుంటారు. తాజాగా మరోసారి తన ముక్కుకు చేయించుకున్న ప్లాస్టిక్ సర్జరీ గురించి, ఆ నిర్ణయం వెనుక గల కారణాలను శృతిహాసన్ సూటిగా వివరించారు. "టీనేజ్‌లో ఉన్నప్పుడు నా ముక్కు నాకు నచ్చేది కాదు, అందుకే ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నాను. అంతేకాదు, ముఖం మరింత ఆకర్షణీయంగా కనిపించడానికి ఫిల్లర్స్ కూడా వాడాను" అని ఆమె తెలిపారు. "ఈ విషయాలు దాచాల్సిన అవసరం నాకు కనిపించలేదు. చాలా సందర్భాల్లో ఈ విషయాన్ని చెప్పాను. కొందరు ఇలాంటివి బయటకు చెప్పడానికి ఇష్టపడరు, అది వారి వ్యక్తిగత అభిప్రాయం. దాన్ని నేను గౌరవిస్తాను. అలాగే, నా విషయాలను ధైర్యంగా చెప్పుకునే స్వేచ్ఛ నాకు ఉంది. అది తప్పు కాదని నేను నమ్ముతున్నాను" అని శృతి వివరించారు. భవిష్యత్తులో అవసరమైతే ఫేస్‌లిఫ్ట్ కూడా చేయించుకునే అవకాశం ఉందని ఆమె అన్నారు. "ఇది పూర్తిగా నా నిర్ణయం. ఇతరులకు ఇబ్బంది కలగనంత వరకు, నా శరీరం గురించి నేను తీసుకునే నిర్ణయాలను ఎవరూ ప్రశ్నించాల్సిన అవసరం లేదు" అని శృతి హాసన్ స్పష్టం చేశారు. కాగా, శృతి ప్రస్తుతం సూపర్ స్టార్ రజనీకాంత్‌తో కలిసి 'కూలీ' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# అక్కినేని అభిమానుల్లో టెన్షన్.. టెన్షన్

తొలిఅడుగు, ?మార్పు మంచికే అంటారు కదా..? ఇప్పుడు నాగార్జున ఇదే చేసి చూపిస్తున్నారు. ఆ నలుగురు ఎప్పుడు మారతారు..? ఇంకెన్నాళ్లు హీరోయిన్లతో డ్యూయెట్లు పాడతారు..? పక్క ఇండస్ట్రీ హీరోలను చూసి కూడా నేర్చుకోరా..? ఇలా మన దగ్గర చాలా కామెంట్స్ వినిపించేవి. ఇప్పుడు మార్పు మొదలైంది.. మన్మథుడితోనే ఆ మార్పు మొదలైంది. మరి ఆయనేం చేస్తున్నారు..? నాగార్జున పూర్తిగా మారిపోయినట్లేనా..? ఇకపై హీరోగా కనిపించడా..? ఇప్పుడు అక్కినేని అభిమానుల్లో ఇలాంటి అనుమానాలే వస్తున్నాయి. అయితే అలాంటిదేం లేదని తేల్చేసారు నాగ్. త్వరలోనే ఈయన 100వ సినిమా స్టార్ట్ కానుంది. దీనికి దర్శకుడు కూడా ఖరారయ్యారు. ముందు నుంచి వినిపించిన తమిళ దర్శకుడు కార్తిక్ పేరునే కన్ఫర్మ్ చేసారు ఈ సీనియర్ హీరో.100వ సినిమాను త్వరలోనే మొదలు పెడతానంటూ నాగ్ చెప్పడంతో గాల్లో తేలిపోతున్నారు అక్కినేని అభిమానులు. దీనికి దర్శకుడు కూడా ఖరారయ్యారు. ముందు నుంచి వినిపించిన తమిళ దర్శకుడు కార్తిక్ పేరునే కన్ఫర్మ్ చేసారు ఈ సీనియర్ హీరో.100వ సినిమాను త్వరలోనే మొదలు పెడతానంటూ నాగ్ చెప్పడంతో గాల్లో తేలిపోతున్నారు అక్కినేని అభిమానులు. హీరోగానే కాకుండా.. క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ బిజీగానే ఉన్నారీయన. అంతేకాదు కథ నచ్చితే విలన్‌గా కూడా నటించడానికి ఓకే అనేస్తున్నారు నాగ్. ఫ్యాన్స్‌కు కాస్త కష్టంగా ఉన్నా.. నెగిటివ్ రోల్స్ వైపు అడుగులేస్తున్నారు నాగార్జున. ఈ మార్పు మంచికే అంటున్నారాయన. హీరోగానే కాకుండా.. క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ బిజీగానే ఉన్నారీయన. అంతేకాదు కథ నచ్చితే విలన్‌గా కూడా నటించడానికి ఓకే అనేస్తున్నారు నాగ్. ఫ్యాన్స్‌కు కాస్త కష్టంగా ఉన్నా.. నెగిటివ్ రోల్స్ వైపు అడుగులేస్తున్నారు నాగార్జున. ఈ మార్పు మంచికే అంటున్నారాయన. కూలీ సినిమాలో నాగార్జున చేస్తున్నది నెగిటివ్ క్యారెక్టరే.. అది ఆయనే చెప్పారు కూడా. మరోవైపు కుబేరాలో గ్రే షేడ్స్ ఉన్న పాత్రలోనే కనిపించారు నాగ్. త్వరలోనే బ్రహ్మాస్త్ర 2తో పాటు మరో రెండు సినిమాలు చేయనున్నారు. కూలీ సినిమాలో నాగార్జున చేస్తున్నది నెగిటివ్ క్యారెక్టరే.. అది ఆయనే చెప్పారు కూడా. మరోవైపు కుబేరాలో గ్రే షేడ్స్ ఉన్న పాత్రలోనే కనిపించారు నాగ్. త్వరలోనే బ్రహ్మాస్త్ర 2తో పాటు మరో రెండు సినిమాలు చేయనున్నారు. ఇమ్మీడియట్‌గా మాత్రం 100వ సినిమాను మొదలుపెట్టబోతున్నారు నాగార్జున. మొత్తానికి ఒకప్పట్లా వేగంగా కాకుండా.. చాలా సెలెక్టివ్‌గా వెళ్లాలని ఫిక్సైపోయారు ఈ సీనియర్ హీరో. ఇమ్మీడియట్‌గా మాత్రం 100వ సినిమాను మొదలుపెట్టబోతున్నారు నాగార్జున. మొత్తానికి ఒకప్పట్లా వేగంగా కాకుండా.. చాలా సెలెక్టివ్‌గా వెళ్లాలని ఫిక్సైపోయారు ఈ సీనియర్ హీరో.



## 'కుబేర'కు భారీ ఓపెనింగ్స్: తొలిరోజే రూ.13 కోట్లు




తొలిఅడుగు, : విలక్షణ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో స్టార్ హీరో ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం కుబేర. ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. అయితే ఈ చిత్రం విడుదలైన తొలిరోజే తెలుగు, తమిళ భాషల్లో కలిపి ఏకంగా రూ.13 కోట్ల నెట్ కలెక్షన్లు సాధించినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో మొదటి రోజు థియేటర్లు 57.36 శాతం ఆక్యుపెన్సీతో నిండిపోయినట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. అయితే ఈ కలెక్షన్లు వీకెండ్‌లో మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. మరోవైపు తొలిరోజు వసూళ్లను బట్టి చూస్తే, ఇది ధనుష్ కెరీర్‌లో రెండో బిగ్గెస్ట్ ఓపెనింగ్ కలెక్షన్ కావడం విశేషం. అంతకుముందు ధనుష్ నటించిన రాయన్ చిత్రం తొలిరోజే రూ.15 కోట్ల వసూళ్లను రాబట్టింది.

# ఆమిర్ ఖాన్ 'సితారే జమీన్ పర్' ఫస్ట్ డే కలెక్షన్లు ఇవే.!

తొలిఅడుగు, బాలీవుడ్ నటుడు.. మిస్టర్ ఫర్ఫెక్ట్ ఆమిర్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'సితారే జమీన్ పర్' . ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జెనీలియా కథానాయికగా నటించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. లాల్ సింగ్ చద్దా వంటి డిజాస్టర్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని ఆమిర్ ఈ సినిమా చేయడంతో మూవీపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ఈ సినిమా మొదటిరోజు కలెక్షన్లు ఆశించినంత అందుకోలేకపోయాయి. ఈ చిత్రం తొలిరోజు కలెక్షన్లు చూసుకుంటే సుమారు ? 11.70 కోట్లు వసూలు చేసినట్లు సమాచారం. దీంతో వచ్చే వీకెండ్‌లో అయిన ఈ కలెక్షన్లు దాటుతుందని చిత్రబృందం భావిస్తుంది. ఈ సినిమా కథ గురించి చెప్పాలంటే.. గుల్షన్ అరోరా అనే ఓ కోపిష్ఠి బాస్కెట్‌బాల్ అసిస్టెంట్ కోచ్ జీవితం చుట్టూ తిరుగుతుంది. తన సీనియర్ కోచ్‌తో గొడవపడి, కోపంతో అతడిపై దాడి చేస్తాడు. దీనికి శిక్షగా కోర్టు గుల్షన్‌కు జైలు శిక్ష విధించకుండా, మానసిక సవాళ్లు ఎదుర్కొంటున్న పది మంది యువకులకు మూడు నెలల పాటు బాస్కెట్‌బాల్ శిక్షణ ఇవ్వాలని ఆదేశిస్తుంది. మొదట ఈ పనిని చాలా అసహనంగా భావిస్తాడు గుల్షన్. కానీ నెమ్మదిగా ఆ పిల్లల ఉత్సాహం, వారి సహజసిద్ధమైన ప్రతిభ.. వారి స్వభావం చూసి మారుతాడు. తన వ్యక్తిగత జీవితంలోని వైవాహిక సమస్యలను, తన బాల్యంలో ఎదుర్కొన్న సమస్యలను అధిగమిస్తూనే, గుల్షన్ తన టీమ్‌ను జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు ఎలా సిద్ధం చేశాడు అనేది ఈ సినిమా స్టోరీ.

